# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 11, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ.. ధ్యేయం

2 లో..

**మంత్రి సీతక్క**

**ఇప్ప పువ్వు, తేనె సేకరణతో మహిళలకు ఉపాధి**

**ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్న మంత్రి**

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇప్ప పువ్వు, తేనె సేకరణ వంటి కార్యకలాపాలతో వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. శుక్రవారం తాడ్వాయి మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని అన్నారం గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రూ.15 లక్షల సి.ఆర్.ఆర్ నిధులతో చేపట్టనున్న సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

అలాగే అంకంపల్లి గ్రామంలో ఐటిడిఎ నిధులు సుమారు రూ.83 లక్షలతో ఆర్ !! బి రోడ్డు నుంచి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహప్రవేశం నిర్వహించి, మంజూరు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మాట్లాడి, మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల అభివృద్ధి, గిరిజన సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

# ఇసుకను తోడేస్తున్నారు

**ఆగని ఆకేరు అక్రమ ఇసుక రవాణా..**

**అడుగంటుకపోయిన భూగర్భ జలాలు ..**

**అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని గ్రామస్తులు రైతులు**

నర్సింహులపేట, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో ఆకేరు వాగు ప్రాంతం నుండి ప్రతిరోజు ఎలాంటి అనుమతి పత్రాలు లేకున్నా రాత్రి పగలు అనేది తేడా లేకుండా ఆకేరు వాగు ప్రాంతంలోని ఇసుకను తోడేస్తున్నారు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ అనుమతులు ఉంటే తప్ప ఇసుకను తోలుద్దని ప్రభుత్వం ఆదేశించి ఇసుకను అరికట్టి ఇసుక పాలసీ అమలు చేసినప్పటికీ పదేపదే వివిధ సభలు సమావేశంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఇసుకను అరికట్టాలని నిండు సభలలో అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించినప్పటికీ మండలంలో మాత్రం ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు ఆకేరు వాగు ప్రాంతం నుండి



2 లో..

# మినరల్ వాటర్ ప్లాంట్ల పేరుతో దందా

**నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్లు**

**ప్రజల ఆరోగ్యంతో ఆటలు**

గోవిందరావుపేట, ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండల పరిధిలో మినరల్ వాటర్ ప్లాంట్ పేరుతో అక్రమ దందా కొనసాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను పట్టించుకోకుండా ఎవరు పడితే వారు చిన్న చిన్న ప్లాంట్లు ఏర్పాటు చేసి, శుద్ధి కాని నీటిని మినరల్ వాటర్ పేరుతో విక్రయిస్తూ



2వ పేజీలో...



16వ పేజీలో...

# జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆయుష్ దినోత్సవం

**-పాల్గొన్న కలెక్టర్ స్నేహశబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో




# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## మొదటి పేజీ తరువాయి..

అంకంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి, పైలట్ ప్రాజెక్ట్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన చేపట్టినట్లు చెప్పారు. గతంలో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, రవాణా సౌకర్యం మెరుగుపర్చేందుకు బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని మంత్రి తెలిపారు. గూడు లేని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే రెండో విడత కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మహిళా సంఘాల ద్వారా స్థానిక ఉత్పత్తుల సేకరణకు ప్రోత్సాహం ఇస్తూ ఉపాధి అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, పౌష్టికాహారం సరైన విధంగా అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇసుకను తోడేస్తున్నారు..

## మొదటి పేజీ తరువాయి..



ప్రతిరోజు వందలాది ఇసుక ట్రాక్టర్లు తరలి వెళ్లడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి భూగర్భ జలాలు ఎండిపోవడంతో పాటు ఎలాంటి పర్మిషన్ లేకపోవడంతో ఏడ అధికారులు పట్టుకుంటారు అని అతివేగంతో రోడ్డుపై విచ్చలవిడిగా ఇసుక ట్రాక్టర్లు నడుపుతున్నారని దీంతో తమకు ఏమవుతుందో అని రహదారుల వెంట నడుస్తున్న ప్రజలు వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల ని రైతులు గ్రామస్తులు అధికారులను వేడుకుం టున్నారు . దీంతోపాటు మండలంలో జయపురం, కౌసల్య దేవిపల్లి, రామన్నగూడెం, ముంగిమడుగు శివారు బొడ్డితండ ఆకేరు పరివాహక ప్రాంత రైతులు చివరి వరకు పంట పొలాలకు తడి అందక భూగర్భజలాలు అడుగంటుకు పోయి రాళ్ళు తేలి దర్శన మిస్తున్నా.. కాపాడాల్సిన సంబంధించిన అధికారులే పట్టించుకోకపోవడంతో నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునే అధికారులే లేరా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఆదిలోనే అటకెక్కిన ఆన్ లైన్ ఇసుక విధానం ప్రభుత్వ ఆదాయానికి గండి

ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలనే ఆన్ లైన్ విధానంలో ఇసుక కావాలనుకునేవారు దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించింది. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం మండలంలో అమలు కావడం లేదు ప్రభుత్వం ప్రజలకు భారం పడకుండా ఇసుకను అరికట్టేందుకు ఒక పాలసీ తీసుకు వచ్చిన అమలు కాకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.

### భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు ఎండుతున్నాయి

ఆకేరు పరివాహక ప్రాంత రైతులు రబీ సీజన్లో కోతకు వచ్చే సమయంలో చివరి వరకు వరికి నీరు అందక వేలాది రూపాయలు ఖర్చు చేసి పుక్లేయర్లతో పూడిక తీసి చెలిమల ద్వారా ఊరిన నీటిని పంట పొలాలకు ఉపయోగిస్తున్నారు. ..

### గ్రామాల వారిగా అక్రమ ఇసుక వసూళ్లు

వాగు నుండి ట్రాక్టర్లు బయటికి రావడానికి ఆకేరు పరివాహక ప్రాంత రైతులు కొంత మంది ట్రాక్టర్ కు రూ.200 నుంచి 400 ఇదొక వసూలులైతే ఇంకా గ్రామంలోని కొంత మంది నాయకులు పంచాయతీల సహకారంతో పది లక్షలు, ఐదు లక్షలు టెండర్లు పెట్టి అక్రమంగా వసూలు చేస్తున్నారు. ఇది అధికారులకు తెలిసినా కూడా పట్టించుకోకపోవడంతో దీనిలో దీనిలో అంతరామ్యం ఏమిటో అని రైతులు గుసగుసలాడుతున్నారు .

### ప్రభుత్వ పథకాలు పూర్తి కావచ్చినా అనుమతుల పేరుతో అక్రమ రవాణా

ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్ల నిర్మాణాలు దాదాపు పూర్తి కావచ్చి సరిపోయేంత ఇసుక నిల్వ చేసుకున్నా కూడా అనుమతుల పేరుతో ఇసుక మాఫియా వారు పగటిపూట కూడా జిల్లా కేంద్రానికి దర్జాగా అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్నారు. వీటి వెనుక మండల స్థాయి అధికార పార్టీ నాయకులు కొంత మంది అధికారులకు కొమ్ము కాస్తు చక్రం తిప్పుతున్నారు.

### అనుమతులు లేకుండా ఇసుకను తలిస్తే కేసులు నమోదు చేస్తాం తాసిల్దార్ రమేష్ బాబు

మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ప్రభుత్వ నిబంధన మేరకు ఎవరైనా లబ్ధిదారులు ప్రైవేట్ వ్యక్తులు ఇసుకను తీసుకోవాలంటే ప్రభుత్వం పాలసీ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ పాలసీదార ఇసుకను తీసుకోవాలని తప్ప అనుమతులు లేకుండా ఇసుకను తలిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ల పేరుతో దందా...

## మొదటి పేజీ తరువాయి..

ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గోవిందరావుపేట మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను పాటించకుండా, సరైన అనుమతులు లేకుండా అనేక ప్లాంట్లు నడుస్తున్నాయి. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నీటి శుద్ధి పద్ధతులు సరిగా లేకపోవడం ఆర్ఓ/యూవీ ఫిల్టర్లు సరైన నిర్వహణ లేకపోవడం, ల్యాబ్ టెస్టింగ్ చేయకపోవడం, కాలుష్య ప్రాంతాల నుంచే నీరు సేకరించడం ఇవన్నీ ఉన్నా, మినరల్ వాటర్ పేరుతో కేన్లు సరఫరా చేయడం గమనార్హం. మండలంలో కొన్ని వాటర్ ప్లాంట్లలో ఆర్వీ ప్లాంట్ ఉన్నట్లు చూపించి, వాస్తవానికి సరైన ఫిల్టరింగ్ చేయకుండా నీటిని నింపడం, శుభ్రం చేయకుండా పాడైపోయిన కేన్లను మళ్లీ ఉపయోగించడం, నెలలు గడిచినా ఫిల్టర్లు మార్చకుండా అదే విధంగా ఉపయోగించడం, నీటి నాణ్యతపై ఎలాంటి ల్యాబ్ టెస్టింగ్ లేకపోవడం ఇలాంటి చర్యలు ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి.

వాటర్ ప్లాంట్ స్థాపనకు నిబంధనలు ఇలా

ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సర్టిఫికేషన్ తో పాటు ఐ ఎస్ ఐ మార్క్ ఉండాలి. ఎస్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్, ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతి, నీటి వనరులపై ప్రభావం లేకుండా ఉండాలి. గ్రౌండ్ వాటర్ అనుమతిబోర్‌వెల్ నీటిని వినియోగించాలంటే అనుమతి అవసరం. రెగ్యులర్ ల్యాబ్ టెస్టింగ్, నీటి నాణ్యతను తరచూ పరీక్షి ంచాలి, ప్లాంట్ పరిశుభ్రంగా ఉండాలి, కేన్లు సరిగ్గా శుభ్రపరచాలి ఇలాంటి నిబంధనలు ఏవి పాటించకుండా మండల మినరల్ వాటర్ పేరుతో ఇదేచ్ఛగా నీటిని విక్రయించడం గమనార్ధం.

ప్రజల ఆరోగ్యంపై ప్రభావం

మండలంలో మినరల్ వాటర్ బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుండగా ప్రజలు మాత్రం అనారోగ్యానికి గురవుతున్నారని మండలంలో చర్చ జరుగుతుంది. మినరల్ వాటర్ పేరుతో అమ్మే నీళ్లను తాగడం వల్ల కడుపు సమస్యలు, ఇన్ఫెక్షన్లు, డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది అని, పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు అని మేధావులు భావిస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యమా....?

మండలంలో మినరల్ వాటర్ పేరుతో జరుగు వ్యాపారాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీలు జరగకపోవడంతో అక్రమ ప్లాంట్లు విస్తరిస్తున్నాయి అని, స్థానికులు మరియు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ వాటర్ ప్లాంట్లపై వెంటనే దాడులు నిర్వహించి, లైసెన్స్ లేని ప్లాంట్ల మూసివేత, నీటి నాణ్యతపై రెగ్యులర్ టెస్టింగ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# చిన్నారుల శ్రేయోభివృద్ధికోసమే డిజిటలైజేషన్ టెక్నాలజీ

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

సంగెం(ఏప్రిల్ 10 ప్రభాతవార్త):




చిన్నారుల శ్రేయోభివృద్ధి కోసమే డిమిటలైజేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టిందని, పరకాల నియోఘిక వర్గ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. అంగన్వాడి, కేంద్రాల నిర్వహణ కోసం డిజిటలైజేషన్ టెక్నాలజిని ప్రవేశ పెట్టిన సంధర్భంగా, మొబైల్ ఫోన్లను, రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి, సెంటర్లకు పంపిణి చేయాలనే, నేపథ్యములో భాగంగా సంగెం మండల పరధిలోని అంగన్వాడి టీచర్లకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యు శారదతో కల్సి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మొబైల్ ఫోన్‌లను పంపిణీ చేసారు. ముందుగా గ్రామాల వారిగా, అంగన్వాడీ టీచర్లూ, చిన్నారుల ఆరోగ్య, స్థితిగతులు. సెంటర్ల నిర్వహిణ సదుపాయలపై కాసేపు వారితో చిట్ చాట్ చేసారు. అనంతరము ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. మారు మూల గ్రామాల్లో, సైతం నిర్వహస్తున్న అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, వాటి నిర్వహణ, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, వారికి అందిస్తున్న పౌష్ఠిక ఆహారము, చిన్నారలకు కల్పిస్తున్న సౌకర్యాలు, పలు ముఖ్యమైన సేవలు డిజిటైలేజషన్ టెక్నాలజీ ద్వారా సనూచారం, చేరవేయడం. వంటి అంశాలలో, మొబైల్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. డిజిటల్ టెక్నాలజి వినియోగంలో అంగన్వాడీ సేవలు మరింత సమర్థవంతంగా అందిస్తారని అంగన్వాడి సెంటర్ల నిర్వహణనును డిజిటలైజ్ చేయడానికీ. విధి నిర్వహారాలో, వేగము పెంచడానికి క్షేత్రస్థాయిలో, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు, ఆన్లైన్లో నమోదు చేసేందుకు ఎంతో ఉపయోగపడతాయని, రాష్ట్రములో అంగన్వాడీ వ్యవస్థ బలోపేతమే లక్ష్యయంగా ప్రభుత్వము. కృషి చేస్తుందని, అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలల్లో, వచ్చే విద్యా సంవత్సరము నుండి. ప్రీ ప్రైమ విధ్యను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, లేకేజీ నుండి ఇంటర్ వరకు అల్పహారముతోపాటు మధ్యహ్నా భోజనము అందించాలనే దిశగా ప్రభుత్వము అమలు చేసి తీరుతుందని ఆయన ఘంటపదంగా చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసము, మోళిక వసతులు కల్పించడానికి అన్ని విదాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కెరెక్టర్ సంధ్యరాణీ, నాయకులు గోదాస ి చిన్న, కేండేటి కొంరారెడ్డి, సీహెచ్. మాదవరెడ్డి ఎన్. నరహరి తదితరలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి బదిలీ

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ ను నల్గొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పజెప్పారని హైకోర్టు ఉత్తర్వుల పేర్కొన్నారు. వరంగల్ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి. ప్రేమలత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా రానున్నారు.

# వేసవిలో నీటి కొరత లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం

**నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

వేసవిలో నీటి కొరత లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ చైర్పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ యంత్రాంగంతో 19వ వార్డులో పర్యటించి మంచినీటి, డ్రైనేజ్,పారిశుద్ధ వ్యవస్థను పర్యవేక్షించి.. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది సైడ్ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను రోడ్డుకి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని,పారిశుద్ధం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. 19వ వార్డులో నీటి సౌకర్యాన్ని పరిశీలించి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దొంతి మాధవ రెడ్డి సహకారంతో బోర్లు వేయించడం జరిగిందని



వాటికి మోటర్లు కూడా అమర్చడం జరిగిందన్నారు. వేసవికాలంలో వార్డులోని ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా ఇబ్బందుల తలెత్తకుండా చూస్తామని సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత వంట గదుల శుభ్రత తాగునీటి సౌకర్యాలను వారు పర్యవేక్షించారు. పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌష్టికాహారం,స్వచ్ఛమైన నీటిని అందించాలని పారిశుద్ధం లోపించకూడదని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణంలోని ప్రతి వార్డులోనీ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి,పారదర్శక పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 20వ కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణి,మున్సిపల్ అధికారులు,వార్డ్ ఆఫీసర్,వార్డు జవాన్,మున్సిపల్ సిబ్బంది,19వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ముదిరాజ్‌ల ఉద్యమాన్ని ఆపలేరు

**నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవా**

అక్రమ అరెస్టులతో ముదిరాజ్‌ల ఉద్యమాన్ని ఆపలేరని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముదిరాజ్ సంఘం పిలుపు మేరకు హలో ముదిరాజ్ ఛలో గాంధీభవన్ ముట్టడికి హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు ముదిరాజ్ సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముదిరాజ్ సంఘం పిలుపు మేరకు హలో ముదిరాజ్ ఛలో హైదరాబాద్ గాంధీభవన్ ముట్టడికి వెళ్తున్న ముదిరాజ్ నాయకులను పోలీసులు అరెస్టు కాంగ్రెస్ పార్టీ గత మూడు సంవత్సరాల క్రితం ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డెకరేషన్‌లో భాగంగా ముదిరాజులకు బీసీ డీ నుండి బీసీ ఎ లోకి మారుస్తానని మేనిఫెస్టోలో



పొందుపరిచిన హామీలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ముదిరాజులకు ఇచ్చిన హామీల నిర్లక్ష్యనికి వ్యతిరేకంగానే శచలో గాంధీభవన్ ముట్టడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ పోలీసులచే అరెస్టు చేయించి నిర్బంధించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. సిగ్గు చేటు అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముదురాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ముదిరాజ్ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముదిరాజ్ సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన అనంతరం తమ సొంత పూచీ కత్తుపై విడుదల చేశారని తెలిపారు. అరెస్టు అయిన వారిలో ముదిరాజ్ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ స్నేహ నగర్ అధ్యక్షుడు బోళ్ల స్వామి ముదిరాజ్, పట్టణ కార్యదర్శి మంద మల్లేశం ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు, మహ్మదాపురం గ్రామ మత్స్య శాఖ అధ్యక్షుడు మంద బిక్షపతి ముదిరాజ్, నర్సంపేట మండల కార్యదర్శి మారపాక రమేష్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు నకిరబోయిన రమేష్ ముదిరాజ్, నర్సంపేట పట్టణ కమిటీ సభ్యులు జవ్వాజి సురేష్ ముదిరాజ్ లు ఉన్నారు.

# నెక్కొండలో పింఛనుదారుల ఆందోళన

**నెక్కొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

నెక్కొండ స్థానిక తపాలా కార్యాలయం ఎదుట గురువారం పింఛనుదారులు తీవ్ర ఆందోళనకు దిగారు. పోస్ట్ మాస్టర్ రత్నమాల సకాలంలో పింఛన్లు అందించడం లేదని ఆరోపిస్తూ, ఆమెను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పింఛను కోసం రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పింఛనుదారులు మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఆదుకునే పింఛను అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఒక రోజు వస్తే రేపు రండి అని, మరుసటి రోజు వస్తే సాంకేతిక సమస్యల పేరుతో ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో వృద్ధులు




గంటల కొద్దీ క్యూలో నిలబడాల్సి వస్తోందని పేర్కొన్నారు.ఇక ఖాతాదారులు కూడా తమ సమస్యలను వెల్లడిస్తూ, పోస్ట్ ఆఫీస్‌లో సిబ్బంది ప్రవర్తన సరిగా లేదని, తరచూ కస్టమర్లతో వాగ్వాదాలకు దిగుతున్నారని విమర్శించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని మండిపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను సమాధానపరిచే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోస్ట్ మాస్టర్‌ను బదిలీ చేసి, పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ ఆందోళనలో దాసరి శ్రీనివాస్,రేగుల అశోక్,అభి, రవిబాబు,వరుణ్, శ్రీకాంత్, వినోద్, చంద్‌పాషా, నూర్జహాన్, కట్టయ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**నెక్కొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కందికట్ల పూలమ్మ మృతదేహానికి నెక్కొండ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్, నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యానాయక్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి 5000/ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉసిల్లపాటి రాజు, మాజీ అధ్యక్షుడు పసూనూటి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు లావుడియా తరుణ్ నాయక్, బోడ రజిత లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు



బొల్లెబోయిన రమ సురేష్, లావుడ్య సావిత్రి రమేష్, ఈదూనూరి రజిత రాములు, ముఖ్య నాయకులు దొమ్మటి వెంకటనారాయణ, ఈదూనూరి రఘుపతి, అక్కినపల్లి సుమన్ మరియు లావుడ్యా నవీన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

**ఖానాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

ఆర్టీసి డ్రైవర్‌పై దాడికి పాల్పడి బస్సు అద్దాలను ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసి బస్సు కొత్తగూడెం నుంచి నర్సంపేటకు వస్తున్న క్రమంలో ఓ వ్యక్తి టూవిలర్‌పై నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ బస్సుకు ఎదురుగా రావడంతో చూసుకొని వెళ్లమని ఆర్టీసి డ్రైవర్ ఎండి.మోస్సిన్ అనగా టూవిలర్‌పై వెళుతున్న వ్యక్తి బస్సును ఆపి అద్దాలు పగల కొడుతుండగా ఎంటని ప్రశ్నించినందుకు డ్రైవర్‌ను కూడా కొట్టడంతో విధులకు ఆటంకం కలిగించిన గోవిందు తండాకు చెందిన బోడ సంపత్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బాలలకు పౌష్టికాహారాన్ని అందించాలి



**నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

ఆరోగ్యమైన సమాజ నిర్మాణంలో భాగంగా బాలలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని మాజీ కౌన్సిలర్ దార్ల రమాదేవి అన్నారు. శుక్రవారం అంగన్వాడి నర్సంపేట 2 సెంటర్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పక్షం కార్యక్రమం, ఆరు నెలల పాపకి అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు, మహిళా సంఘాల ప్రతినిధులు వార్డు సభ్యులు, మాజీ కౌన్సిలర్ దార్ల రమాదేవి, ప్రగతి మహిళా మండలి కోశాధికారి గిరగాని హైమావతి, అంగన్వాడి టీచర్ గొర్రె రాధ, ఆయా గుంటి కవిత, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్ మంజుల, మహిళా సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



మండలంలోని బోజ్యానాయక్‌తండా గ్రామానికి చెందిన భూక్య దంజి(43) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందగా బీఎన్‌తండా వారియర్స్ సొసైటి రూ. 17వేల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణ, డీఎస్పీ జంపయ్య, ఏఎస్ఐ ఎన్. నాదం, ఎల్ఐసి డీవో శంకర్, సీఐ సాగర్, సీఐ నారాయణ, టీచర్. భూక్య వీరన్న, అజ్మీర సూరయ్య, డాక్టర్ రాజు. తిరుపతి కానిస్టేబుల్. వారియర్స్ సభ్యులు. విజయ్. జల్ సింగ్. రాకేష్. రాజ్ కుమార్. సంజీవ. సమ్మ. తిరుపతి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## సిబ్బంది ఆరోగ్యంగానే ఉంటేనే సంస్థ బాగుంటుంది

**నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



ఆర్టీసి సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ బాగుంటుందని ఆర్టీసి కార్మికులు సంక్షేమంగా ఉండాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజనల్ మేనేజర్ భవాని ప్రసాద్ అన్నారు. శుక్రవారం నర్సంపేట డిపోలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్టీసి సిబ్బంది ఎంతో వ్యయప్రయాసలకోర్చి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నారని, విధి నిర్వహణలో ఎన్నో ఒతిళ్లకు గురువుతున్న సిబ్బంది ఆరోగ్యాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఆర్ఎం భానుకిరణ్, డిపో మేనేజర్ లక్ష్మిప్రసన్న, భవాణి, తర్నాక ఆసుపత్రి డాక్టర్ సుజిత్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన రత్నం సడవలి

**జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యునిగా రత్నం సడవలి నియామకం**

మహాముత్తారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీలో తనకు కీలక బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు రత్నం సడవలి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహాముత్తారం మండలం యామనపల్లి గ్రామానికి చెందిన రత్నం సడవలి (మహాముత్తారం మాజీ ఎంపీపీ భర్త)ను జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను గుర్తించి, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకి, శ్రీను బాబుకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటానని ఈ సందర్భంగా రత్నం సడవలి తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్యకు ఘన సన్మానం

**కాటారంలో క్రీడాకారుల ఆధ్వర్యంలో**

**సమ్మయ్యకు శుభాకాంక్షల వెల్లువ**

**పార్టీ బలోపేతానికి సమ్మయ్య**

**నియామకం శుభపరిణామం**

**కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్**

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నూతనంగా నియమితులైన పంతకాని సమ్మయ్యను కాటారం మండల కేంద్రంలోని షటిల్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం కాటారంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సమ్మయ్యకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. పంతకాని సమ్మయ్యకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమ్మయ్య తన నిబద్ధతతో, సమర్థవంతమైన నాయకత్వంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తారని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన కృషి ఎంతో అవసరమని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఉదరి లక్ష్మణ్, గడ్డం కొమురయ్య యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్ తో పాటు పలువురు స్థానిక నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు



## కాటారంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజా పాలన ప్రగతి**

**ప్రణాళికలో భాగంగా పరీక్షలు**

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఎన్‌సీడీ (అంటువ్యాధులు కాని వ్యాధులు) వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు భారీ సంఖ్యలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ముఖ్యంగా 30 ఏళ్ల పైబడిన



ప్రతి ఒక్కరికీ బీపీ (రక్తపోటు), షుగర్ (మధుమేహం) పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న జీవనశైలి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య సిబ్బంది ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా, ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రత్యేక యోగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ మోనిక స్వయంగా పాల్గొని, ప్రజలతో కలిసి వివిధ యోగాసనాలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి యోగా ఒక గొప్ప మార్గం అని, యోగా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంతకాని సడవలి, పలువురు ప్రజాప్రతినిధులు, ఆరోగ్య విస్తరణ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కారం

**ప్రమాదకరంగా మారిన చెట్ల తొలగింపు**

**విద్యుత్ లైన్ల మరమ్మత్తు పనుల్లో**

**పాల్గొన్న సర్పంచ్ కన్నీరు అరుణ స్వామి**

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గ్రామ ప్రజల భద్రతే ధ్యేయంగా కొత్తపల్లి గ్రామపంచాయతీలో విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామ పరిధిలోని 3వ వార్డులో విద్యుత్ తీగల కింద ప్రమాదకరంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. చాలా కాలంగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల వల్ల తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడమే కాకుండా, వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తించిన పంచాయతీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకుంది. చెట్ల తొలగింపుతో పాటు, పాతబడిన విద్యుత్ తీగల స్థానంలో కొత్త లైన్లను ఏర్పాటు చేసే ప్రక్రియను కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నీరు అరుణ స్వామి స్వయంగా పాల్గొని పనులను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఈ మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

మహాముత్తారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన జాగరి వర్షిని పూర్ణచందర్ యాదవ్ ల వివాహ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన వధూవరులను అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షి ంచారు. ఈ వివాహ వేడుకలో శ్రీను బాబుతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పక్కల సడవలి, సర్పంచ్ బసవయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాతోత్ వంశీ, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు రత్నం సడవలి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముక్కెర రాజమల్లు, నాయకులు ఎల్. శారదా, తిరుపతి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రతాపగిరి సర్పంచ్ వూర వెంకటేశ్వరరావు**

**ప్రతాపగిరి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా**

**విసిపిసి, ఆరోగ్య లక్ష్మి కమిటీల ఏర్పాటు**

**చిన్నారులకు యూనిఫాంలు, కిశోర బాలికలకు పల్లి పట్టీల పంపిణీ**

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మహదేవ్‌పూర్ ప్రాజెక్టు పరిధిలోని కాటారం మండలం ప్రతాపగిరి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ మరియు ఆరోగ్య లక్షి ్మ కమిటీ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కమిటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను గర్భిణులు, బాలింతలు మరియు తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్థాయిలో పిల్లలందరూ అంగన్వాడీలకు మరియు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి ఎలాంటి మరమ్మతులు ఉన్నా, పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను అరికట్టడం మన అందరి బాధ్యత అని, గ్రామంలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా సమిష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. అలాగే కిశోర బాలికలకు రక్తహీనత నివారణలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న పల్లి పట్టీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ శివరాణి, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, వార్డు మెంబర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయా కమిటీల సభ్యులు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి కుటుంబానికి బియ్యం వితరణ

గణపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రానికి చెందిన పెండ్యాల తిరుపతి ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబానికి కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు. కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, సభ్యులు రౌతు కిషోర్, సామర్ల నాగరాజు, కొయ్యల రమేష్, అంజి, విన్ని, ఆనంద్ వర్ధన్ పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియంశ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొనుగోలుకేంద్రం వద్దకు తీసుకువచ్చిన మక్కలను పరిశీలించి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారస్తులు కుమ్మక్కై తక్కువ ధరకు కొనుగోలు చేయడం వల్ల మక్క రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అందువల్ల ప్రభుత్వమే మద్దతుధర ఇచ్చి మక్కలకొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్నలో తేమ 14శాతం మించకుండా మక్కలను ఆరబెట్టి కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో3లక్షల 50వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు అవుతుందని మన జనగామ ప్రాంతంలోనే 20వేల ఎకరాలలో మొక్కజొన్న సాగుచేస్తున్నట్లు



తెలిపారు. మొక్కజొన్న ఎకరానికి 30 నుండి 35క్వింటాల్ల దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ లెక్కన బయట దళారులు, వ్యాపారస్తులు మక్కలను 1600 నుండి 1700 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని దింతో మొక్కజొన్న రైతులు ఎకరానికి 20వేలు నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటి మక్కల కొనుగోలు కేంద్రాన్ని మన స్టేషన్ ఘనపూర్ లోనే ప్రారంభించుకున్నామని తెలిపారు. అయితే ఒక్క కొనుగోలు కేంద్రం వల్ల రైతులు మొక్కజొన్నలు అమ్ముకోవడం కోసం ఇబ్బంది పడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో మాట్లాడి మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించి ఇప్పుడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 6మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. కంచనపల్లి గ్రామానికి ఇప్పటికే కోటి రూపాయలతో కాలువ పై బ్రిడ్జి నిర్మాణం, కోటి 20లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకున్నామని అన్నారు. రెండో విడతలో కంచనపల్లి గ్రామానికి మరో 50ఇందిరమ్మ మంజూరు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, స్థానిక సర్పంచ్ అబ్రహం, తహసీల్దార్, వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ..:**

రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబందించిన 37మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కి చెందిన రూ.12.52లక్షల విలువగల చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, వివిధ గ్రామాల సర్పంచులు, తహసీల్దార్, ఎంపిడివో, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

దేవరుప్పుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలకేంద్రంలో పాడి పరిశ్రమ విజయ డెయిరీపాల ఉత్పత్తిదారుల సహకార భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమైక్య లిమిటెడ్(టిఎస్‌డిడిసిఎఫ్) చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతుందన్నారు. ప్రభుత్వం పాడిరైతులకు ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఈ సహకార భవనం ద్వారా పాల సేకరణ, నిల్వ, పంపిణీ వంటి సేవలు ఒకే చోట అందుబాటులోకి వచ్చి రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తద్వారా రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా డెయిరీ ద్వారా మంచిధరలు పొందే అవకాశముంటుందన్నారు. చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విజయ డెయిరీ ద్వారా రైతులకు పారదర్శకంగా సేవలు అందిస్తూ, నాణ్యమైన పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో



విజయ డైరీ జనగామ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రావు, విజయడైరీ జనగామ జనరల్ మేనేజర్లు మల్లయ్య, మధుసూదన్ రావు, డిడి గోపాల్ సింగ్, మండల పశువైద్యాధికారులు డాక్టర్ శిల్ప, డాక్టర్ సింధు ప్రియా, దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి, కామారెడ్డిగూడెం పాలఉత్పత్తిదారుల సంఘంచైర్మన్ మహమ్మద్ గులాం రసూల్, పలు గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, డెయిరీ సంఘ సభ్యులు, అధికారులు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కొడకండ్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లా అండాలు రైతులను కోరారు. కొడకండ్లతో పాటు గిర్నీతండా, మొండ్రాయి, పోలకొండ, రామవరం, పాకాల, నర్సింగాపురం, రంగాపురం రేగుల గ్రామాలలో ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్లను సర్పంచ్‌లు, వీవో అధ్యక్షుల తో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సన్న రకం వడ్లకు క్వింటాకు రూ.500ల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న



తమదృష్టికి, తీసుకురావాలని రైతులను కోరారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. అవసరమైన బస్తాలు తాగునీటి సౌకర్యం ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మార్కెట్ సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఎంఆర్వో అనిల్ బాబు, ఏపీఎం పి.నర్సయ్య, వీవో అధ్యక్షురాలు నర్మెట శశిరేఖ, కార్యదర్శి లలిత, కోశాధికారి పిండిపోలు అరవింద, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సర్పంచ్ దూలంమమత సతీష్, మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, మసురం రవీందర్, ఏఎంసీ డైరెక్టర్లు, వెంకట్ రెడ్డి, వలబోజు రమేష్, నామాల ఈదయ్య, బత్తుల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూదిమేట్ల యూకేష్, మసురం మనోహర్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

--

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి భారీ విరాళం

కొడకండ్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికై మాజీ ఎమ్మెల్యే కొడకండ్లకు చెందిన దివంగత కుందూరు మధుసూదన్ రెడ్డి కుమార్తె ప్రవాస భారతీయురాలు స్వర్ణ దామోదర్‌రెడ్డి శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.50వేలు విరాళం ఆమె ప్రతినిధి మసురం మనోహర్ ద్వారా అందజేశారు. స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ స్వర్ణ దామోదర్‌రెడ్డితానుపుట్టినఊరుపైప్రేమతో గ్రామం లోని అన్ని కులసంఘాలకు, ఆలయాలు నిర్మాణానికి తనకు తోచిన విధంగా విరాళాలు ఇస్తు న్నారని ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికుల అభ్యర్థన ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విగ్రహాలకోసం ఒకలక్ష రూపాయలు ఇస్తానని కొన్ని నెలల క్రితం ఒప్పుకొని అందులో భాగంగా రూ.50వేలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆమె అయ్యప్ప ఆలయ నిర్మాణానికి 10లక్షలు ఇచ్చిన విషయం గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న, వార్డ్ సభ్యులు కోట రాజు, అందే అరుణ్ కుమార్, మార్గం వంశీ, ఆలయ నిర్మాణం కమిటీ సభ్యులు శ్రీపాద ఆంజనేయులు, నంచెర్ల రామాచారి, ఆగచారి, సోమయ్యాచారి, సత్తయ్యాచారి, రాములు చారి, సత్తయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు..

. భూపాలపల్లి టౌన్ , ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో గత నెల 23వ తేదీన జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను భూపాలపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.. వారు తెలిపిన వివరాల ప్రకారం జింక నాగరాజు సంకేపల్లి గ్రామం వేములవాడ మండలం, బొబ్బిలి సదయ్య గుంపుల గ్రామం ఓదెల మండలం వారిని గుర్తించి వారి వద్ద నుండి దొంగలించిన బంగారు ఆభరణాలను స్వాధీన పరచుకోవడం జరిగిందని వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలించడం జరుగుతుందని ... పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపారు.. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే వేసవికాలం సెలవుల నిమిత్తం ఊర్లకు వెళ్లేవారు తమ విలువైన బంగారు ఆభరణాలను తమతో తీసుకు వెళ్లడం లేదా బ్యాంక్ లాఖరులో భద్రపరచడం లాంటివి చేయాలని ఊర్లకు వెళ్లే ముందు పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు.. రెండు వారాల్లో దొంగతనం కేసును రికవరీతో ఛేదించిన ఎస్సై, కానిస్టేబుల్ ను అభినందించారు..

# దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్

మొగుళ్లపల్లి,ప్రభాత వార్త,ఏప్రిల్10:



మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో గత నెలలో జరిగిన దొంగతనం కేసులో దొంగను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు చిట్యాల సిఐ వ ు ల ె ా ష తెలియజేసారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దొంగతనం కి సంబధించిన వివరాలను సిఐ వెల్లడించారు. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని భీమారం పలివేల్పులకి చెందిన మిర్యాల భాస్కర్ ఇప్పట్టి వరకు 30 కి పైగా దొంగతానాల కేసుల్లో నిందుతడని గత నెల 29న ఇప్పలపల్లి గ్రామమంలోని గుర్రపు పూలమ్మ ఇంటి వద్దకు గ్యాస్ స్టవ్ రిపెరుతో ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి రూ.15 వేల నగదును దొంగతనం చేసాడు. నిందుతుని కోసం గాలిస్తున్న తరుణంలో శుక్రవారం ఉదయం పెద్ద వాగు బ్రిడ్జ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఒకరు కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా ఇప్పలపల్లిలో జరిగిన దొంగతనం ఘటనతో పాటు వరంగల్, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల్లో ఇదే తరహాలో పలుమార్లు దొంగతనాలకు పాల్పడినట్లు విచరణలో నిందుతుడు నేరం ఒప్పుకున్నాడు. రూ.48,820 నగదు స్వాధీనం చేసుకోగా. రూ.15 వేలు ఇప్పలపల్లి గ్రామంలో దొంగతనానికి సంబంధించినది కాగా మిగిలిన మొత్తం ఇతర ప్రాంతాల్లో జరిగిన దొంగతనాలకు చెందినదిగా గుర్తించడం జరిగింది. నగదుతో పాటు ఒక బైక్, బంగారం, వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకొని స్వాధీనం సీజ్ చేసినట్టు సిఐ తెలియజేసారు. ఈ సమావేశంలో ఎస్ఐ సురేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దేవరుప్పుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లిలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆండాలు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. తేమలేకుండా వడ్లను ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు రైతుల తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో కృష్ణ, పార్టీ మండలఅధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ కొండ మల్లరెడ్డి, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం : మంత్రి సీతక్క

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

యోగ సాధన ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారి జీవనశైలిలో యోగను భాగంగా చేసుకోవాలని సూచించారు. ములుగు జిల్లా బండారుపల్లి గిరిజన భవన్‌లో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రపంచ హోమియోపతి (ఆయుష్ డే) యోగ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరతో కలిసి జ్యోతి



ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోజుకు కనీసం 30 నుంచి 60 నిమిషాల పాటు యోగ చేయడం వల్ల శరీరం, మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు. ప్రాచీన కాలం నుంచి యోగాసనాలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, సంపూర్ణ ఆరోగ్యం ద్వారానే మనిషి తన లక్ష్యాలను సాధించగలడని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగను దినచర్యగా అలవర్చుకోవాలని సూచించారు. రోజూ 45-50 నిమిషాల పాటు యోగ, వ్యాయామం చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పోషకాహారం తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్, అధికారులు, ఆయుష్ సిబ్బంది, క్రీడాకారులు, క్రీడాభిమానులతో కలిసి యోగాసనాలు చేసి అందరిని ఉత్తేజపరిచారు. డీఎంహెచ్ఓ గోపాలరావు, కౌన్సిలర్లు, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## ఆటోను ఢీ కొట్టిన టిప్పర్ మహిళ రైతులకు తీవ్ర గాయాలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :::



శుక్రవారం ఉదయం మిరప తోటలోకి కూలి పనుల నిమిత్తం ఆటోలో వెళుతుండగా వెనుక నుండి వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో పలువురి మహిళా రైతు కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని వెల్తుర్లపల్లి గ్రామంలో జరిగింది వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం సుమారు ఐదున్నర గంటలకి వెల్తుర్లపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు కూలీలు అదే గ్రామానికి చెందిన షేక్ సలీం యొక్క ఆటోలో వెళుతున్న పల్లి నుండి ఘనపూర్ గ్రామానికి చెందిన సతీష్ రావు అనే రైతు యొక్క మిరప తోటలో కూలి పని చేయుటకు వెళుతున్న క్రమంలో మణుగూరు నుండి భూపాలపల్లి వైపు ప్రయాణిస్తున్నటువంటి టిప్పర్ లారీ అతివేగంగా వచ్చి మహిళా రైతు కూలీలు ప్రయాణిస్తున్నటువంటి ఆటోను వెనుక భాగంలో ఢీకొట్టగా ఆటో బోల్తా పడి అందులో ఉన్నటువంటి దాదాపు 23 మందికి తీవ్ర గాయాలు అయినాయని ఎస్ఐ తెలిపారు. వెంటనే స్పందించిన వెల్తున్నపల్లె గ్రామస్తులు 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ములుగు హాస్పిటల్ కి తరలించడం జరిగిందని పేర్కొన్నారు. గాయాల పాలైన వారిలో గంటోలు సుగుణమ్మ, కాల్వచర్ల శ్రీలత, గోస్కుల సమ్మయ్య, కడారి ఓదమ్మ, పోలం సారయ్య, గంటోజు రమాదేవి, ఎస్కే అస్మత్, ఎస్కే సకినా, ఎస్.కె కాసిం, మొదలైన వారికి తీవ్రమైన గాయాలు కాగా మిగిలిన వారికి పలుచోట్ల స్వల్ప గాయాలు అయినాయని ఎస్సై తెలిపా రు.. ఆటో వాహనదారుడైనటువంటి షేక్ సలీం యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు.

## అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరణ

పసర ఎస్. ఐ అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసులాది ముఖేష్

గోవిందరావుపేట ప్రభాతవార్త



చల్వాయి గ్రామంలో జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల స్ఫూర్తి సభ వాల్ పోస్టర్లను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసులాది ముఖేష్ ఆధ్వర్యంలో పసర ఎస్సై తాజుద్దీన్ అలాగే ట్రైనింగ్ ఎస్సై సతీష్, ఆంజనేయులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా ఇట్టి వేడుక స్ఫూర్తి సభకు తప్పకుండా రావాలని ఆహ్వాన పత్రిక ఇచ్చి కమిటీ సభ్యులు ఆహ్వానించినారు .ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు దళిత రత్న అవార్డ్ గ్రహీత గణపక సుధాకర్ , గోవిందరావుపేట మండల అంబేద్కర్ భవన్ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు పడిదాల సాంబయ్య , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దర్శనాల సంజీవ ,కమిటీ ఉపాధ్యక్షులు చిలుక బత్తిని లుకాస్, ప్రధాన కార్యదర్శి పసుల సాగర్ , కార్యవర్గ సభ్యులు దామెల్ల సాంబయ్య , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్లో రజత పతకాలు

ములుగు బ్యూరో ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులం కళాశాలకు చెందిన విద్యార్థినులు బండ లక్షీ మ్రప్రసన్న, సులుగురి హర్షిత లు రజత పతకాలు సాధించినట్లు కోచ్ మామిడిపెల్లి రమేష్ తెలిపారు,జనవరి నెల 27 నుండి 29 వరకు సికింద్రాబాద్ సౌత్ లాలాగూడ బాక్సింగ్ హాల్ లో జరిగిన (ఎస్‌జీఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో 19సం.రాల విభాగంలో 63కేజీలలో లక్షీ మ్రప్రసన్న, 91కేజీలలో హర్షితలు అత్యంత ప్రతిభకనబర్చి (సిల్వర్) రజత పతకాలు సాధించినట్లు కోచ్ రమేష్ తెలిపారు,వీరిని కళాశాల ప్రిన్సిపాల్ నర్మదా భాయ్, పిఈటిలు శ్రీలత, సమత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు అభినందించారు.



## ఇసుక రవాణా పై డిడి విధానం తొలగించాలంటూ కలెక్టర్ కు వినతి

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 10:



మండల కేంద్రం లోని జంపన్న వాగు నుండి గృహ అవసరాలకు ఉపయోగించుకుంటున్న ఇసుక రవాణాపై డిడి విధానాన్ని తొలగించాలంటూ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కు స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి దావూద్ ఆధ్వర్యంలో స్థానికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదవారికి డిడి విధానం తో ఎంతో భారంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది క్యూబిక్ మీటర్లు.లక్షలాది టన్నుల ఇసుక మా గోదావరి నుండి తరలించుకుపోయేదే కాక ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి సొంతింటి కల నెరవేర్చేది పోయి నానా కష్టాలు పడి కూలి పని చేసుకుని పైసా పైసా పోగేసుకొని వడ్డీలు తెచ్చుకొని ఇల్లు నిర్మించు కొంటుంటే "ములిగెనక్కపై తాటిపండు పడ్డట్టు"ప్రభుత్వం ప్రజాపాలన అంటూ మరొకవైపు ప్రజలపై ఈ వడ్డింపులు ఏంటని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి దావూద్ దుయ్య పట్టారు. గత ప్రభుత్వంలో కూడా ఇదేవిధంగా డీడీలు తీయాలి అని మొండి కేస్తే ధర్నాలు చేసి అధికారులతో చర్చిస్తే డిడి విధానం నిలిపివేశారని అన్నారు . ప్రభుత్వం వెంటనే మా వనరులు మేము మా మండల ప్రజలు ఉపయోగించుకునేలా అవకాశం కల్పించి ఆదుకోవాలని లేదంటే పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎల్ రవి. తోలెం కృష్ణయ్య. వడకాపురం సారయ్య. పతే మమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిన్నగూడూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలకేంద్రంలోని ప్రధాన వీధిలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బత్తెం రమేష్ ప్రారంభించాడు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ సహకారంతో గ్రామ అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు శోభ, ప్రధాన కార్యదర్శి నగేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదం, ఉపసర్పంచ్ జీవన్, వార్డు సభ్యులు శేఖర్, గణేష్, ప్రమీల, సుజాత, శ్రీనివాస్, చక్రధర్, సోమన్న, వీరన్న, ఉప్పలయ్య, శ్రీనివాస్, అనిల్, వెంకన్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మంగపేట ఏప్రిల్10, ప్రభాతవార్త.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి సోమయ్య అన్నారు శుక్రవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వివేకా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు అనంతరం నాసిరెడ్డి సాంబశివరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క నాయకత్వంలో రైతులకు వ్యవసాయ రంగానికి అనేక రకాల పథకాలను వేలాది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి అమలు చేస్తున్నామని తెలిపారు వ్యవసాయ పంటలకు కనీస గిట్టుబాటు ధర సన్నధాన్యానికి రూ ఐదు వందల రూపాయల బోనస్ తమ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు స్థానికంగా నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివేక రైతు ఉత్పత్తిదారుల సంఘం స్థానిక రైతాంగానికి మేలైన వరి విత్తనాలు పిచికారి యంత్రాలు శిల్పాలిన్ కవర్లను సబ్సిడీపై పంపిణీ చేయడం అభినందనీయమన్నారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ తమ సంఘానికి ప్యాడి ప్రోక్యూర్ మెంట్ సెంటర్ మంజూరు చేసినందుకు మంత్రి సీతక్కకి తమ గ్రామ రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు.గుమ్మడి సోమయ్యకు ఘన సన్మానం. పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన గుమ్మడి సోమయ్యను అకినేపల్లి మల్లారం స్థానిక కాంగ్రెస్ నాయకులు గజమాలతో శాలువాలు పూల బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఆయా కార్యక్రమాల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్ మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ ఎంపీడీవో బద్రు నాయక్ ఎస్సై టీవీ ఆర్ సూరి ఏటూరు నాగారం సిఐశ్రీనివాస్ మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైళా జయరామిరెడ్డి జిల్లా లారీ ఓనర్స్ ప్రెసిడెంట్ రాంబాబు వ్యవసాయ అధికారి చేరాలు ఏ ఈ ఓ భావన జిపిఓ కృష్ణవేణి ఐకెపి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏజెన్సీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం

## మంత్రి సీతక్క

వెంకటాపురం, ప్రభాత వార్త,



ములుగు జిల్లా అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం వెంకటాపురం మండలంలోని పాలెం సమీపంలో పాత్రపురం రహదారి నిర్మాణ పనులకు రూ.90 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు జిల్లా అడవులతో కూడిన ప్రాంతం కావడంతో రవాణా సౌకర్యాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్రంలోనే అధిక అడవి విస్తీర్ణం కలిగిన జిల్లాగా ములుగుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, అందువల్ల రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధి హామీ నిధుల ద్వారా రెండు మండలాలకు కలిపి సుమారు రూ.10 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఇళ్లను మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. ఐటిడిఏ పరిధిలోని ఏజెన్సీ మండలాలకు సుమారు 4,500 ఇళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే ప్రతిపాదనలను పరిశీలించి, రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ పడకుండా సర్పంచులు, స్థానిక నేతలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంత సమస్యలు పరిష్కరించాలి. మంత్రి సీతక్కని కోరిన ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స. నరసింహమూర్తి. ఎన్నో సంవత్సరాలుగా ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములకి అసైన్మెంట్ పట్టాలు, కొమరం భీం కాలనీ వాసుల అటవీ హక్కుల పట్టాల మంజూరి, ఏజెన్సీ ప్రాంతంలో సదరం క్యాంపు నిర్వహణ, ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, రెవిన్యూ, పంచాయతీ శాఖ అధికారులకు ఏజెన్సీ చట్టాలపై అవగాహన పెంపొందడానికి ప్రత్యేక ట్రైనింగ్ ఏర్పాటు చేయాలని, ఆదివాసీ రైతులకు పంటల నీటి అవసరాల కొరకు వ్యవసాయ బోర్లు మంజూరువంటి అంశాలపై మంత్రి సీతక్క కి ఆదివాసీ నవ నిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ అనేక సమస్యలతో ఆదివాసీలు కొట్టుమిట్టాడుతున్నారని, పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, మాజీ ఎమ్మెల్సీ బలసాని లక్ష్మీ ‍్మనారాయణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## 14ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్‌పివి టీకాలు

### -పిహెచ్‌సి డాక్టర్ విజయ్‌కుమార్

బయ్యారం, ఏప్రిల్10, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో హ్యూమన్ పాపిల్లోమా వైరస్(హెచ్‌పివి) టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వైద్యాధికారి విజయ్‌కుమార్ తెలిపారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో హెచ్‌పివి టీకాలు ఉచితంగా అందించబడుతుందన్నారు. దేశంలో నమోదయ్యే 80శాతం గర్భాశయ క్యాన్సర్ కేసులకు కారణమైన హై-రిస్క్ రకాల హ్యూమన్ పాపిల్లోమా వైరస్, గర్భాశయ క్యాన్సర్ ప్రముఖ క్యాన్సర్లలో ఒకటిగా ఉందన్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పివి టైప్ 16,18తో పాటు టైప్ 6,11 రకాల నుండి కూడా రక్షణ కల్పిస్తుందని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు పరిమితిని ఉపసంహరించుకోవాలి

బయ్యారం, ఏప్రిల్10, ప్రభాతవార్త:



బయ్యారం మండలవ్యాప్తంగా రబీలో సాగుచేసిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం ఏకరాకు 26నుండి28క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతాంగానికి అరిచేతిలో బెల్లంపెట్టి మోచేత్తో నాకమని చెప్పిన చందంగా ఉందని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. రైతులు మండుటెండల్లో కష్టపడి పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించిన రైతులను అభినందించాల్సింది పోయి ఏకరాకు 27కింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆంక్షలు విధించడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. క్రాప్ట్ బుకింగ్ ద్వారా కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతూ బాధ్యత నుండి తప్పించుకుంటున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

## కొత్త జెట్ మోటారు ఏర్పాటుతో నీటి సరఫరా

గార్ల, ఏప్రిల్10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొత్త పోచారం గ్రామపంచాయతీకి చెందిన పాత పోచారం గ్రామంలో గత 14సంవత్సరాలుగా గ్రామానికి నీటి సరఫరా అందించిన జెట్ మోటారు కాస్తా మొరాయించి పనిచేయకపోవడంతో కొత్తజెట్ మోటారును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ రమ్యానాగార్జున తెలిపారు. వేసవి కావడంతో నీటి ఎద్దడి లేకుండా గ్రామస్థులకు నీటి సరఫరా అందించాలనే లక్ష్యంగా పాలకమండలి సహకారంతో రూ.లక్ష విలువ చేసే కొత్త జెట్‌మోటారు ఏర్పాటు చేసి గ్రామస్థులకు త్రాగునీటిని సరఫరా చేసినట్లు తెలిపారు. దీంతో గ్రామస్థులు పంచాయతీ పాలకమండలి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బయ్యు సురేష్, పాలకమండలి సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రుడు ఎడ్ల రాహుల్ రెడ్డి జ్ఞాపకార్థం కన్నీటి నివాళి

### ఘనంగా బర్త్ డే వేడుకలు

వర్ధన్నపేట/ఏప్రిల్ 10 ప్రభాత వార్త



మరణం శరీరాన్ని మాత్రమే వేరు చేస్తుంది కానీ, స్నేహ బంధాన్ని కాదని ఆ మిత్రులు నిరూపించారు. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన తమ ప్రియతమ మిత్రుడిని స్మరించుకుంటూ, అతని పుట్టినరోజును మిత్రబృందం భావోద్వేగభరిత వాతావరణంలో నిర్వహించింది.

**నింగికి వెళ్లినా రాహుల్ రెడ్డి మా గుండెల్లోనే ఉన్నావు**

సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఒక దుర్ఘటనలో తమను విడిచి వెళ్లిన మిత్రుడి జ్ఞాపకాలు నేటికీ పచ్చిగానే ఉన్నాయని వారు కన్నీటి పర్యంతమయ్యారు. తమ మధ్య ఉండి కేరింతలు కొట్టాల్సిన మిత్రుడు అర్ధాంతరంగా తనువు చాలించడం తీరని లోటని పేర్కొంటూ, అతని జ్ఞాపకార్థం ఈ వేడుకలు ఏర్పాటు చేశారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మిత్రులందరూ ఒకచోట చేరి, భారీ ఎత్తున బాణాసంచా కాల్చి నివాళులర్పించారు. మిత్రుడికి ఇష్టమైన పాటలతో డీజే ఏర్పాటు చేసి, గతంలో తామందరం కలిసి గడిపిన సంతోషకరమైన క్షణాలను, మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.

**శోకసంద్రంలో మిత్రబృందం**

ఈ సందర్భంగా మిత్రులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మమ్మల్ని అందరినీ శోకసంద్రంలో ముంచి వెళ్ళిపోయినా, భౌతికంగా మా మధ్య లేకపోయినా ప్రతిక్షణం మా ఆలోచనల్లో జీవించే ఉంటావు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టినరోజు వేడుకలు నిర్వహించినప్పటికీ, మిత్రుడు లేడన్న చేదు నిజం ప్రతి ఒక్కరినీ కలచివేసింది. ఈ కార్యక్రమంలో మృతుని సన్నిహిత మిత్రులు రాజిరెడ్డి, రజినికర్ రెడ్డి, శ్యామ్, రాజు, రాజేష్, రాహుల్, వెంకీ, సంతోష్, విరేశ్, నిఖిల్, సుంకర్, చరణ్, శ్రేయోభిలాషులు పాల్గొని తమ ప్రియతమ నేస్తానికి కన్నీటి వీడ్కోలు పలుకుతూ నివాళులర్పించారు.



## భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ నేతృత్వంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా కొత్త కమిటీని ఎన్నుకుంది. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా ముత్యాల రాజయ్య, ఓరం సమ్మయ్య, అయిత రాజిరెడ్డి, వెంపటి భువనసుందర్ ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా మేకల బిక్షపతి, సూరం వీరేందర్, ముఖిరాల మధువంశీ, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కుంభం స్వప్నారెడ్డి, ఆకుతోట సుధాకర్, ఆకుల మహేందర్, ఎర్రగడ్డల వెంకటేశ్వర్లు, గొగ్గల లక్షి ‍్మ నియమితులయ్యారు. స్పోక్‌పర్సన్‌లుగా దొడ్డి కిష్టయ్య, పతంకాని సమ్మయ్య, ట్రెజరర్‌గా వెన్నపు రెడ్డి మహేష్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా రామినేని తులసి, కాల్వ రాంరెడ్డి, బానోతు రవీందర్, గొనుగుల రమణారెడ్డి, దాసరి శ్రీహరి, మంద రవీందర్, వైనల రవీందర్, ఇందరపు చంద్రయ్య, అనగజాల అశోక్, మడక ప్రతాప్ రెడ్డి, పిన్నింటి మధుసూదన్ రావు, కనుకూరి వెంకటేష్, దాట్ల శ్రీనివాస్, నాలిక పరమేశ్వరి, గంధం సంతోష్, పోతర్ల ప్రేమ్ కుమార్ ఎంపికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా అప్పల శ్రీనివాస్ యాదవ్, దొంతుల శ్రీనివాస్, లింగంపేట మురళి, షేక్ అమీర్, కమ్మరి అంజయ్య, రత్నం సడవాలి నియమితులు. ఈ ఎన్నికలు పార్టీ బలోపేతానికి ముఖ్యమైనవని, జిల్లా కాంగ్రెస్ కమిటీ అభివృద్ధికి దోహదపడతాయని జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తెలిపారు.

## శనిగరపు సునీతకు సావిత్రి భాయి పూలే నేషనల్ అవార్డ్

గణపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హిందీ ఉపాధ్యాయురాలుగా బోధిస్తున్న శనిగరపు సునీతకు సావిత్రి భాయి పూలే నేషనల్ అవార్డ్‌కు ఎన్నికైంది. ఈ సందర్భంగా టీచర్స్ హర్షం వ్యక్తం చేసుకున్నారు. కె.జి.బి.వి. గణపురం స్కూల్ స్పెషల్ ఆఫీసర్ లావణ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయురాళ్ళు అందరూ కలిసి శాలువాతో సునీతను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా సునీత అవార్డు అందుకుంటారని అవార్డ్ సెలెక్షన్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో టీచర్స్ ఆడేపు చంద్రకళ, సుధ, శైలజ, అశ్వినీ, విజయలక్షి ‍్మ, గడ్డం శైలజ, స్వరూప, మనీషా, రమ్యకృష్ణ, రేణుక, త్రివేణి, సుభాషిణి, ప్రణీత, నాగమణి, శ్రీదేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పూడికతీత పనులను, పరిశీలించిన, కలెక్టర్,

**చాహత్ బాజ్ పాయ్ఏప్రిల్10(ప్రభాతవార్త)**

కాజిపేట్ కాజీపేట మండలం అమ్మవారిపేటలోని ప్రభుత్వ స్థలాలలో డంపింగ్ చేస్తున్న పూడిక మట్టిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో జరుగుతున్న పూడికతీత పనుల పురోగతిని తెలుసుకుని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భద్రకాళి చెరువులో తీస్తున్న పూడిక మట్టిని ప్రభుత్వ భూముల్లో క్రమపద్ధతిలో నిల్వ చేయాలని, భూముల పరిరక్షణకు ఇది ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని, తెలిపారు. పూడికతీత పనులను మే15 నాటికి పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను, ఆదేశించారు. అమ్మవారిపేటతో పాటు ఇతప్రాంతాలలో పూడిక మట్టిని నిల్వ చేస్తున్న ప్రభుత్వ భూములు



ఆక్రమణకు గురికాకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తం 7.70 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు సుమారు 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత పూర్తయిందని, మిగిలిన పనులను వేగవంతం చేసి లక్ష్యాన్ని సమయానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాగునీటి పారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, డిఈ మధుసూదన్ రెడ్డి, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఏఈ శ్యామ్, హనుమకొండ, తహసీల్దార్, రవీందర్ రెడ్డి, కాజిపేట్తహసీల్దార్, సిహెచ్. రాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా వాగ్దేవిలో అంతర్జా తీయ సదస్సు ముగింపు

**ఐనవోలు, ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ పరిధి ఖిలా వరంగల్ మండలం బొల్లి కుంట సమీపంలో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (స్వయం ప్రతిపత్తి) లో పరి శోధన, అభివృద్ధి విభాగం ఆ ధ్వర్యంలో ˇఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ, అప్లైడ్ మేనేజ్మెంట్ సైన్సెస్ 2026 అనే అంతర్జాతీయ సదస్సు ఈ నెల 9,10 తేదీ లలో ఘనంగా నిర్వహించా రు. రెండు రోజుల పాటు జరిగి న సదస్సులో దేశ విదేశాల నుంచి పరిశోధకులు, అధ్యాప కులు, పరిశ్రమ నిపుణులు హాజరు కాగా విద్యార్థులకు జ్ఞాన మార్పిడి వేదికగా నిలి చింది. సదస్సు రెండవ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ విభాగాల వారి గా ట్రాక్ ప్రెజెంటేషన్స్ నిర్వ హించారు. ఇంజినీరింగ్, టెక్నా లజీ, అప్లైడ్ మేనేజ్మెంట్ రం గాలకు సంబంధించిన పలు ఆధునిక అంశాలపై పరిశోధన పత్రాలు సమర్పించారు. ము ఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, సస్టైనబుల్ టెక్నాలజీస్, ఆటోమేషన్ వంటి విభాగాల్లో జరిగిన చర్చలు పాల్గొన్న వారి కి విశేషంగా దోహోదపడ్డాయి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎల్. అంజనేయులు, ప్రొఫెసర్ ఈసీ ఈ విభాగం, ఎన్ఐటి వరంగల్ వారు అందించిన కీలక ఉప న్యాసంలో ప్రస్తుత కాలంలో ఇంజినీరింగ్ పరిశోధన దిశలు, పరిశ్రమ అవసరాలు, అకాడ మిక్ పరిశోధన మధ్య సమన్వ యంపై విస్తృతంగా వివరిం చారు. విద్యార్థులు పరిశోధన లో నూతన ఆలోచనలు, ఆవి ష్కరణలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. అనంతరం డా. అజయ్ రాయ్ అసోసియేట్ ప్రొఫెసర్, యూని వర్సిటీ ఆఫ్ బిషా, సౌదీ అరేబి యా వారు ఆన్లైన్ ద్వారా ని ర్వహించిన కీలక ఉపన్యా సంలో అంతర్జాతీయ స్థాయి లో జరుగుతున్న పరిశోధన ధోరణులు, సహకార పరిశో ధన కోలబ్రేటివ్ రీసెర్చ్ ప్రాము ఖ్యతను వివరించారు. కళాశాల డైరెక్టర్ డా. సీహెచ్. వాణి దేవి మాట్లా డుతూ వాగ్దేవి కాలేజ్ ఎల్లప్పు డూ నాణ్యమైన విద్యతో పా టు పరిశోధన, ఆవిష్కరణల కు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇలాంటి అంతర్జా తీయ సదస్సులు విద్యార్థు లకు ప్రపంచ స్థాయి పరిజ్ఞా నాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అభి ప్రాయపడ్డారు. కోచైర్ డా. కె. రంజిత్ కుమార్ సదస్సు నిర్వహణలో అనుస రించిన సాంకేతిక అంశాలు, ప్రణాళికలు వివరించగా, కన్వీ నర్ డా. కె. తిరుపతి రావు సదస్సు విజయవంతానికి సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కో కన్వీనర్లు డా. పి. శైలజ ,డా. వేణు కేసిరెడ్డి, రియాజ్ సయ్యద్ సమన్వయం చేసి సదస్సును సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు, పరిశో ధకులు, విద్యార్థులు తమ అ నుభవాలను పంచుకుని, భవి ష్యత్ పరిశోధనలకు ఉపయో గపడే సూచనలు అందించా రు. ఈ అంతర్జాతీయ సదస్సు ఇంజినీరింగ్, టెక్నాలజీ, అప్లైడ్ మేనేజ్మెంట్ రంగాలలో తా జా అభివృద్ధులను పరిచయం చేయడంతో పాటు, విద్యార్థు లు ,పరిశోధకులకు నూతన ఆవిష్కరణల దిశగా ముం దుకు సాగేందుకు ప్రేరణని చ్చిందని నిర్వాహకులు పే ర్కొన్నారు

## ఎంపీ కడియం కావ్యకు జన్మదిన శుభాకాంక్షలు

**ధర్మసాగర్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):**



శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదినం సందర్భంగా ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలీయా, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డ్ మెంబర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కడియం కావ్యకు పుష్పగుచ్ఛం అందజేసి దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షి ంచారు. ప్రజాసేవలో ఆమె మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, మాజీ జెడ్పిటిసి బొడ్డు వాసుదేవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు జాలిగపు దుర్గయ్య, వార్డ్ మెంబర్ గంగారపు శ్యామ్, స్థానిక నాయకులు చట్ల రమేష్, మాచర్ల ప్రవీణ్, పుట్ట ప్రదీప్, పుట్ట ప్రశాంత్, విన్ను, నక్క సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు శిక్ష

**ఏప్రిల్ 10(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

వరంగల్ పోలీస్ కమీషనర్, సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, రాయల. ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ(ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్) సూచనల మేరకు టి, సత్యనారాయణ ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ పర్యవేక్షణలో కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సిఐ, పి, వెంకన్న పరిధిలో(10)పది మంది, ముగ్గురు వ్యక్తులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో(04)నలుగురికి మొతాదు కు మించి మద్యం సేవించిగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచు గా(04)వ్యక్తులనీ1)గుర్తురి. ప్రభాకర్, తండ్రి, మల్లయ్య, 2)వంకూడోతు. రమేష్, తండ్రిపకీర, 3)బానోత్. నవీన్ నాయక్, తండ్రి సొమ్లు, 4)గోగిళ్ల. వేంక టేశ్వర్లు, తండ్రి గట్టయ్య, లకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి, రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు పంపించారు.

## బహుజన నాయకుడు చెప్యాల ప్రభాకర్ జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి: ఏప్రిల్10(ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద చెప్యాల ప్రభాకర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు దళిత బహుజనుల స్ఫూర్తి ప్రదాత మాన్యులు శ్రీ చెప్యా ల ప్రభాకర్ జయంతి కార్యక్రమం రాజకీయ పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు దళిత బహుజన మిత్రులు అంబేద్కర్ వాదులు తెలంగాణ ఉద్యమ నాయకులు అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం ముల్కనూర్ సుధాకర్ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీ చేశారు. దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ చెప్యాలా ప్రభాకర్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రైలురోకోలు, ధర్నాలు ,రాస్తారోకోలు, ధూమ్ ధామ్ కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయం ముట్టడిలు ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి అప్పుడు మంత్రి కాన్వాయ్ ని అడ్డుకోవడం ఎన్నో ఉద్యమాలకు కీలకపాత్ర పోషించినటువంటి నాయకుడు అని అన్నారు. ఉద్యమకారులను తయారు చేసినటువంటి నాయకుడు అదే



విధంగా బీఎస్పీ పార్టీలో కీలకంగా పనిచేసి అప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీఎస్పీ అధ్యక్షునిగా , హుజురాబాద్ నియోజకవర్గం వర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసినటువంటి నాయకుడు చెప్యాలా ప్రభాకర్ బీఎస్పీ పార్టీకి సేవలందించాడు. భౌతికంగా దూరంగా ఉన్నా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కవ్వా లక్ష్మారెడ్డి, డాక్టర్ సుధాకర్, మాజీ జడ్పిటిసి వంగ రవీందర్, సారయ్య, మాట్ల వెంకటస్వామి, ధర్నా శ్రీనివాస్ ,అప్పని బిక్షపతి , డాక్టర్ ఎద్దులాపురం తిరుపతి, మాడుగుల మాడుగుల కొమురయ్య, చెప్యాలా ప్రకాష్ మాయావతి, గజ్జల సురేష్ రేణిగుంట్ల బిక్షపతి మాడుగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఏకే తండాలో నర్సింగ్ చేసే యువతి ఆత్మ(హత్య)

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 10**

రాయపర్తి మండలం(20) సంవత్సరాల వయసు గల మహేశ్వరి అనే, ( చిట్టెమ్మ)యువతి నర్సంపేటలో నర్సింగ్ చేస్తుంది. రోజు మాదిరిగానే రావూర్లో దిగుతుంది. వీరి బంధువులు తండవాసులు అన్నతమ్ములు ఎవరున్నా ఆమెను బైక్ పై తీసుకువస్తారు. యధావిధి గానే నర్సంపేటకు వెళ్లి వస్తూ ఉండేది. ఈ ఈ క్రమంలో నెహ్రూ అనే అబ్బాయి పరిచయం అవుతాడు ఈ విధంగా వారి మధ్య సానిహిత్యం పెరుగుతుంది. ఈమధ్యనే నెహ్రూకి వాళ్ళ అక్క కూతురుతో నిశ్చితార్థం జరుగుతుంది. ఇట్టి విషయంలో ఇద్దరి మధ్యలో మనస్పర్ధలు వచ్చి . బాధితురాలు ఇంటికి నెహ్రూ, మరియు అతని ఫ్రెండ్ అయినా విక్రమ్ వస్తారు. ఇద్దరి మధ్యలో వాగ్వాదం జరుగుతుంది. ఇది అయిన వెంటనే అమ్మాయి ఇంటికి చేరుకొని మనస్తాపం చెంది ఉరి వేసుకొని బలవన్మరణం చెందింది. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బాధితురాలి కుటుంబాన్ని ఓదార్చి ఎలా చనిపోయిందో వివరాలు తెలుసుకొని వెంటనే పోలీస్ కమిషనర్ కు ఫోన్ లో మాట్లాడి అత్యంత తొందరగా నిందితులు ఎంతటి వారైనా పట్టుకొని శిక్ష వేయాలని తెలియజేసినారు

## వడదెబ్బతో వ్యవసాయ కూలి మృతి

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ఏప్రిల్ 10(ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ వద్ద వడ దెబ్బ తగిలి ఓ మహిళ కూలీ మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది. మృతురాలు భీమదేవరపలి మండలం గట్ల నర్సింగపూర్ కు చెందిన బరిగెల శోభ (50) గా గుర్తించారు. ఎల్కతుర్తి మండలం కోతులనడుమ లోని ఓ సీడ్ కంపెనీలో కూలి పనికి వెళ్లి ట్రాక్టర్ లో తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఘటన జరిగినట్లు కూలీలు తెలిపారు. . న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గోపాల్ పూర్ వద్ద రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. బాధితుల ఆందోళనకు బిజెపి నాయకులు మద్దతు తెలిపారు

## ఆత్మకూరు ఎస్సై సస్పెన్షన్

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఏప్రిల్ 10**

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సతీష్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కాలంలో విధుల్లో అవినీతి ఆరోపణలతో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో అంతర్గత విచారణ చేపట్టిన అధికారులకు ఆరోపణలు నిజమని తేలడంతో పాటు పలు కేసుల్లో విధుల పట్ల అలసత్వం వహించినట్లుగా అధికారుల విచారణలో నిర్ధారణ కావడంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఎస్సై ని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.



# యోగాను దిన చర్యలో భాగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**శరీరం,మనసు,ఆత్మ సమతుల్యతకు**

**యోగ నే మార్గం**

**డాక్టర్ శ్యాముల్ హనుమాను**

**చిత్రపటానికి పూలమాల వేసిన కలెక్టర్**

వరంగల్ సిటి ఏప్రిల్10 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు యోగాను దిన చర్య లో భాగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.అలాగే శరీరం,మనసు,ఆత్మ సమతుల్యతకు యోగానే మార్గమని సూచించారు. ప్రజాపాలన-ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య థీమ్ -5వ రోజు సందర్భంగా శుక్రవారం "ప్రపంచ హోమియోపతి దినోత్సవం,ఆయుష్ దినోత్సవం" వేడుకలను ఖిలా వరంగల్ లో ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వయంభూ దేవాలయం వద్ద నిర్వహించిన యోగ ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ స్వయంగా యోగ ఆసనాలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటం తో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ శామ్యూల్ హనుమాన్ (ఫాదర్ ఆఫ్ ఆయుష్) జయంతి ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఖిలా వరంగల్ లోని ముదిరాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన ఆయుష్ హెల్త్ క్యాంప్ ను కలెక్టర్ ప్రారంభించారు.ఈ శిబిరంలో ఆయుష్ వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమా దామోదర్ యాదవ్,భోగి సువర్ణ,అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు,జిల్లా ఇన్‌చార్జ్ ఎం. రాజు, డీపీఎం రాజు,నేచురోపతి మెడికల్ ఆఫీసర్ డా. అమృత వల్లి,ఆయుష్ వైద్యులు డా. రాజేందర్, డా. రాము,డా. శ్రీలత, అధికారులు, ప్రజాప్రతినిధులు,నర్సులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**అక్రమ అరెస్టులు చేస్తే ముదిరాజ్ ప్రజానీకం ఊరుకోదు**

**ముదిరాజ్ జనసేన రాష్ట్ర కార్యదర్శి యెషబోయిన శ్రీనివాస్**

వరంగల్ బ్యూరో ఎప్రిల్ 10 ప్రభాతవార్త



ముదిరాజ్ జనసేన రాష్ట్ర అధ్యక్షుడి కూతురు రాజు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని ముదిరాజ్ కులాభాంధవ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుని అరెస్టును ఖండిస్తూ హైదరాబాద్ లో నిరసన కార్యక్రమం నిర్వహించిన మద్దతుదారుల ఆఫ్జల్ గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ను ఈ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నదని అన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అణచివేయాలని చూడటం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తే నాయకులను అర్ధరాత్రి అరెస్టులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు. వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా, ముదిరాజ్ సామాజిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిని నిర్బంధించడం అంటే ఆ వర్గాల గొంతును నొక్కడమేనని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే పోలీసులతో భయభ్రాంతులకు గురిచేయడం శాంతియుత నిరసనలను కూడా అనుమతించక పోవడం శోచనీయం అన్నారు. తక్షణమే ముదిరాజ్ జనసేన రాష్ట్ర అధ్యక్షుడిని ఎటువంటి షరతులు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యేషబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టలరమేష్ ముదిరాజ్, ఇండ్లకిరణ్ ముదిరాజ్, జనసేన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

**దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి**

**డాక్టర్ వన్నాల వెంకటరమణ డిమాండ్**

వర్ధన్నపేట/ఏప్రిల్ 10 ప్రభాత వార్త



రాయపర్తి మండలం ఏకే తండాకు చెందిన గిరిజన యువతి గుగులోతు మహేశ్వరిపై జరిగిన సామూహిక అత్యాచారం , అనుమానాస్పద మృతి ఘటనపై పారదర్శక విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షి ంచాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ డిమాండ్ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గం ఇల్లంద గ్రామంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దారుణానికి ఒడిగట్టిన యువకులు గంజాయి వంటి మాదకద్రవ్యాల మత్తులో ఉన్నట్లు కుటుంభం సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇది గమనించాల్సిన పోలీసులు కేసు ను నీరుగార్చే ప్రయత్నం చెయ్యడంతో రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. మహిళల భద్రతపై ప్రభుత్వం నిరక్ష ్యం వహించడం వల్లే ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతమవుతున్నాయని విమర్శించారు.

**బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలి.**

కేసు విచారణలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా నిష్పాక్షి కంగా వ్యవహరించాలచేంజ్ రాష్ట్రవ్యాప్తంగా గంజాయి విక్రయాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటన సమాజాన్ని కలచివేసింది. గిరిజన మహిళల రక్షణ కోసం, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉండి పోరాడుతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, కార్యదర్శి రాయపురం కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మాజీ టౌన్ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్, జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు తేజ నాయక్, ఇల్లంద శక్తి కేంద్రం ఇంచార్జి సట్ల అనిల్, వినోద్ నాయక్ పాల్గొన్నారు.

## ఇల్లందలో అడిషనల్ కలెక్టర్ తనిఖీ

వర్ధన్నపేట/ఏప్రిల్ 10 ప్రభాత వార్త



మండలంలోని ఇల్లంద గ్రామంలో అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉపాధి హామీ పనులు, నర్సరీ, డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి, పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని, పారిశుద్ధంపై నిరక్ష ్యం వహించవద్దని సర్పంచ్ బేతి సాంబయ్య, కార్యదర్శి శంకర్ రావు లను ఆదేశించారు. అనంతరం సర్పంచ్ స్పందిస్తూ గ్రామానికి కొత్త వాటర్ ట్యాంక్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అదనపు వైకుంఠధామం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, జీపీఓ లావణ్య,సిబ్బంది రాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి

**రూ. 5 లక్షల విరాళం ప్రకటించిన గుజ్జ సుమన్ రావు**

వర్ధన్నపేట/ఏప్రిల్ 10 ప్రభాత వా



పట్టణంలోని కట్ట మైసమ్మ దేవాలయ అభివృద్ధికి పండుగ నిర్వహణ కోసం ప్రముఖ ఏ వన్ కాంట్రాక్టర్ గుజ్జ సుమన్ రావు సుమారు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, పట్టణ ప్రముఖులు సుమన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ పనులకు ఎంత ఖర్చయినా భరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తమ అభ్యర్థనపై వెంటనే స్పందించి భారీ విరాళం ప్రకటించిన సుమన్ రావును చైర్మన్ సారంగపాణి ఘనంగా సత్కరించారు. అలాగే, మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికై తన చాంబర్‌కు తొలిసారి విచ్చేసిన సారంగపాణిని, కౌన్సిలర్ కుమారస్వామిని సుమన్ రావు సన్మానించారు. మాజీ ఉపసర్పంచ్ కొండేటి సత్యం, సమ్మెట శ్రీనివాస్ గౌడ్, నాయకులు తుమ్మల యాకయ్య, ఎండి అప్సర్, తుమ్మల శ్రీధర్, పూజారి రఘు, మైస వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కు భూమిపూజ

వరంగల్ సిటి ఏప్రిల్10 ప్రభాతవార్త

ఖిలా వరంగల్ మండల 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన చేసేందుకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.చత్రపతి శివాజీ జీవిత చరిత్ర,తన గొప్ప తనాన్ని బావి తరాలకు అందించటానికి గ్రామస్తులు విగ్రహ ప్రతిష్టాపన కు ప్రతి ఒక్కరు ముందడుగు వేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు. వేద పండితుల తో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్,17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు,44వ డివిజన్ కార్పొరేటర్ జలగం రంజిత్,హిందూ వాహిని సంయోజక్ ఎర్రగోల ఛత్రపతి శివాజీ,దొంతి దేవేందర్ రెడ్డి, బొల్లికుంట అన్ని పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## దొంగ తనాలకు పాల్పడిన మహిళా అరెస్ట్

వరంగల్ క్రైం ఎప్రిల్ 10 ప్రభాతవార్త




బంగారం దొంగతనాలకు పాల్పడిన మహిళను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసి సుమారు ఆరు తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ వెల్లడిస్తూ గురువారం సిబ్బందితో కలిసి నక్కలగుట్ట జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, ఒక మహిళ అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ చేతిలో బ్యాగుతో కంగారుగా కనిపించింది. ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, ఆమె పేరు పెరుగు సుమశ్రీ నివాసం శ్రీనివాస్ నగర్, బాలసముద్రం, హనుమకొండ అని తెలిపింది. విచారణలో, అక్టోబర్ 2024లో తన స్నేహితురాలు మియాపురం శ్రీలత ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో, ఆ అవకాశాన్ని వినియోగించుకుని ఇంట్లోకి చొరబడి హాల్లో ఉన్న బీరువా తాళం డంబెల్ సహాయంతో పగులగొట్టి నగదు బంగారం దొంగతనం చేసినట్లు ఒప్పుకుంది. ఆమె వద్ద నుండి సుమారు ఆరు తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకున్న వాటిలో నెక్లెస్, జత చెవి కమ్మలు, బంగారు బిళ్ళ, ఉంగరం, గొలుసు ఉన్నాయి. అనంతరం ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు కృష్ణవేణి, సోనీ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో సంచలనం..!

**- " మగ బిడ్డ " కోరికతో కిడ్నాప్‌కు యత్నం**

**- స్కానింగ్ మాఫియా పాత్రపై అనుమానాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో ఆరురోజుల పసికందును అపహరించేందుకు జరిగిన యత్నంకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటన వెనుక లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ అబార్షన్‌లతో సంబంధం ఉన్న స్కానింగ్ సెంటర్ల పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**- మగశిశువు కోసం కిడ్నాప్ యత్నం..:**

స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్)లో ఓ మహిళ పాలిస్తానని చెప్పి పసికందును తీసుకుని పారిపోవడానికి ప్రయత్నించింది. అప్రమత్తమైన బంధువులు, ఆస్పత్రి సిబ్బంది ఆమెను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. విచారణలో "మగ శిశువు కావాలి" అనే కోరికతోనే ఈ చర్యకు పాల్పడినట్లు స్వయంగా పోలీసులకు చెప్పడం కోసమెరుపు. లింగ నిర్ధారణ-అబార్షన్ లు చేస్తున్నట్టు దీని వెనుక ఒక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. పోలీసుల దర్యాప్తులో ఆ మహిళకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు, మరోసారి గర్భవతి అయినప్పుడు ఒక ప్రైవేట్ స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకున్నట్లు సమాచారం. ఆడ శిశువు అని తెలిసిన వెంటనే గర్భస్రావం చేయించుకున్నట్లు



అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో జిల్లాలో అక్రమ లింగనిర్ధారణ, అబార్షన్ కార్యకలాపాలు వ్యవస్థాగతంగా జరుగుతున్నాయా అన్న అనుమానం బలపడుతోంది.

**- స్కానింగ్ సెంటర్లపై దర్యాప్తు..:**

ఈ కేసులో కీలక మలుపుగా స్కానింగ్ సెంటర్ గుర్తింపు మారింది. అరెస్ట్ అయిన మహిళ ఇచ్చిన వివరాల ఆధారంగా ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తారా వేచి చూడాల్సిందే. ఏదో ఒకకేంద్రంలో అక్రమ లింగనిర్ధారణ జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది.

**- స్కానింగ్ సెంటర్లపై తీవ్ర ఆరోపణలు..:**

జిల్లాలోని కొన్ని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు గుట్టుచప్పుడు కాకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చట్టపరంగా నిషేధం



ఉన్నప్పటికీ, లాభాలకోసం కొందరు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**- అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు..:**

స్కానింగ్ సెంటర్లపై పర్యవేక్షణ చేయాల్సిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నామమాత్రపు తనిఖీలతో మమ అనిపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- కఠిన చర్యలకు పెరుగుతున్న డిమాండ్..:**

ఈ ఘటన నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న సెంటర్ల లైసెన్సులు రద్దు చేయాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**- పోలీసుల దర్యాప్తు ముమ్మరం..:**

కిడ్నాప్‌యత్నం కేసును పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. స్కానింగ్ సెంటర్లు, అబార్షన్‌కు సహకరించిన వైద్యులు, మధ్యవర్తుల పాత్రపై దృష్టి సారించారు. త్వరలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

# మున్సిపాలిటీ అక్రమాలపై సీఎంకు ఫిర్యాదు

**- ఏసీబీ లేదా సీఐడీ విచారణకు డిమాండ్**

జనగామ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

జనగామ మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ వ్యవహారాలు, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని మాల మహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి తాటి కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యవేక్షణలో ఏసీబీ లేదా సీఐడీ తో విచారణ జరిపించాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు. మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. " ఎన్నికల ఖర్చులకు ఆడిట్ ఉండకపోవచ్చు కానీ, ప్రభుత్వానికి



సంబంధించిన ప్రతీరూపాయికి ప్రజలకు లెక్క చెప్పాల్సిందే " అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో కౌన్సిల్ ఆమోదం పొందిన అంశాలను నిబంధనలకు విరుద్ధంగా ఏ విధంగా అమలు చేశారో అధికారుల తీరును నిలదీశారు.

**- పక్కా ఆధారాలతో తొమ్మిదిపేజీల ఫిర్యాదు..:**

"వార్త" పత్రిక తోపాటు వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన టౌన్ ప్లానింగ్ అక్రమాలు, " టార్గెట్ టార్చర్" వంటి కథనాలను ఆధారాలుగా చూపుతూ, మొత్తం 9పేజీల లిఖితపూర్వక ఫిర్యాదును, మరో 5పేజీల వార్తా క్లిప్పింగ్స్‌ను జతచేసి ముఖ్యమంత్రికి సమర్పించినట్లు తాటి కుమార్ తెలిపారు. ప్రజల్లో జరుగుతున్న చర్చలు, వెలుగులోకి వచ్చిన వాస్తవాల ఆధారంగానే ఈ ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పురపాలక శాఖ బాధ్యతలు కూడా చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫిర్యాదుపై ఏ విధంగా స్పందిస్తారో చూడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విచారణ పారదర్శకంగా జరిగితే తప్పు చేసిన అధికారులు ఖచ్చితంగా శిక్షించబడతారని ఆయన హెచ్చరించారు. అనేక అంశాలపై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం తీసుకునే చర్యల కోసం ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తాటి కుమార్ పేర్కొన్నారు.

# ఆరోగ్యం లక్ష్యంగా యోగాతో ముందడుగు

జనగామ టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

ఆయుష్ విధనాలు ఆరగ్యకరమైన జీవన విధానానికి దోహదపడుతాయని, ప్రజల్లో ఆరోగ్యంపట్ల అవగాహన పెంపొందించడానికి ఈ తరహ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని డీఎంహెచ్‌ఓ మల్లికార్జునరావు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాలకింద అయిదో రోజు హోమియోపతి, ఆయుష్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యోగా ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు అందరితో యోగా సాధన చేయించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తుందని, ప్రతీఒక్కరూ



తమ రోజువారీ జీవితంలో యోగా సాధనను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆయుష్ విధానాలు ఆరోగ్యకరమైన జీవన విధానానికి దోహదపడతాయని, ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని డీఎంహెచ్‌ఓ మల్లికార్జునరావు తెలిపారు. యోగా ద్వారా శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా పొందవచ్చన్నారు. యోగా సాధనలో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి అంశాలు ఉంటాయని, నిత్యం యోగాచేయడం వల్ల రోగ నిరోధకశక్తి పెరుగుతుందని, ఒత్తిడి తగ్గుతుందని, నిద్ర మెరుగుపడుతుందని, అలాగే మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించడంలో కూడా యోగా ఉపయోగపడుతుందని జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం వివరించారు. ప్రతీఒక్కరూ రోజూ కొంత సమయం కేటాయించి యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని స్పష్టం చేశారు. ఈ యోగా కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ మల్లికార్జున రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, విద్యాశాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, ఆయుష్ వైద్యాధికారులు, ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానం ప్రాణదానంతో సమానం




జనగామ టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుకూడా సామజిక కార్యక్రమాలలో పాలు పంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కలెక్టరెట్‌లో రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ఆదేశాల మేరకు జిల్లా ఆరోగ్య, వైద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డిఎంఎచ్‌ఓ మల్లి ఖార్జున్‌రావు, డిసిఎచ్‌ఎస్ నరేందర్ శర్మ, మెడికల్ అధికారులు అన్వర్, దివ్యలతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ ఝూ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమన్నారు. ఇది ఎంతో నిస్వార్థమైన, గొప్ప మానవీయసేవ అని, దీనివల్ల ఆరోగ్యవంతులైన వ్యక్తులు చేసే రక్తదానం, ప్రమాదాల్లో, శస్త్రచికిత్సల్లో, తీవ్రమైన వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారి ప్రాణాలను నిలబెడుతుందన్నారు. రక్తదానం చేయడంవల్ల గుండెపోటు ప్రమాదం తగ్గుతుందని శరీరంలో ఐరన్‌స్థాయిలు అదుపులో ఉంటాయన్నారు. ఈ రక్తదాన శిబిరంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మొత్తం 62మంది తమ రక్తాన్ని దానంచేసారు. ఈశిబిరాన్ని మెడికల్ అధికారులు, వారి టెక్నీషియన్స్ సజావుగా నిర్వహించి రక్తం దానం చేసిన వారికి పండ్లు, జ్యూస్‌లను అందించారు.

## మతా శిశు ఆరోగ్యకేంద్రం ఘటనపై కఠినచర్యలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ మాతా శిశు ఆరోగ్యకేంద్రం (ఎంసీహెచ్)లో చోటుచేసుకున్న శిశు అపహరణ యత్నఘటనపై అధికారులు స్పందించి కఠిన చర్యలు చేపట్టారు. ఘటనలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఎస్ఎన్‌సీయు నర్సింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందికి మెమోలు జారీచేసి, 48గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యం అంతర్గత విచారణను ప్రారంభించింది. ఘటనకు దారితీసిన పరిస్థితులు, బాధ్యుల పాత్రపై సమగ్రంగా పరిశీలన చేపడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రోగుల భద్రత, శిశు సంరక్షణ, సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ వ్యవస్థలను మరింత కట్టుదిట్టం చేయాలని నిర్ణయించారు. ఆసుపత్రిలో పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసి, భద్రతా చర్యలను కఠినతరం చేయనున్నారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, వారికి అవసరమైన వైద్యసేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## కౌన్సిలర్ భర్త తీరుపై ఆంజనేయస్వాముల ఆందోళన

జనగామ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

జిల్లాకేంద్రంలో ఒక మహిళా మున్సిపల్ కౌన్సిలర్ ఇంటి ఎదుట హనుమాన్ మాలధారులు ఆందోళనకు దిగిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికంగా నివసిస్తున్న కౌన్సిలర్ భర్త, హనుమాన్ మాల ధరించిన ఓ యువకులపై దురుసుగా ప్రవర్తించి చేయిచేసుకున్నాడన్న ఆరోపణలతో స్వాములు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న హనుమాన్ భక్తులు సుమారు 30మంది కౌన్సిలర్‌ఇంటి వద్దకు చేరుకుని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకుని భక్తులను శాంతింపజేశారు. తదుపరి స్వాములు జనగామ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు స్వాములతో మాట్లాడి ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని తెలిపారు. ఇదిలా ఉండగా శుక్రవారం స్వాములు పోలీస్‌స్టేషన్ ముందు కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. సిఐ సత్యనారాయణ రెడ్డి స్వాములతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు ప్రారంభించినట్లు సమాచారం. కాగా, ఈ ఘటనపై స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది.

# ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది: దొంతి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల సంక్షేమానికే కట్టుబడే ఉందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్నల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతిగానే పనిచేస్తుందన్నారు. రుణాల మాఫీతో పాటు రైతులకు మద్దతు ధర సన్న ధాన్యానికి బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. దళారి దోపిడిని అరికట్టేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని హామీ ఇచ్చారు. ఒక్కో



క్వింటా రూ.2400 చెల్లిస్తున్నామన్నారు.

**-సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన...**

కాగా చెన్నారావుపేట గ్రామ శివారు నెంబర్ వన్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ.20లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీవో నీరజ, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ ఈగ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ అబీద్‌అలీ, ఏవో గోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కొరె కుమారస్వామి, సొసైటి సీఈవో రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పిఏసిఎస్ వారి ఆధ్వర్యంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీవో నీరజ, స్పెషల్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఆత్మచైర్మన్ బిక్షం రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఇంచార్జి ఎంపిడివో సునీల్, సర్పంచ్ డా.రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట రాజీవ్‌నగర్ కాలనీలో దివంగత బర్ల దేవదాను జ్ఞాపకార్థం అతని కుమారుడు బర్ల శ్రీకాంత్ ఆర్థిక సహాయంతో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో టీ-10 క్రికెట్ క్రీడా పోటీలు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఇలాంటి పోటీలు ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. క్రీడా





పోటీల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబీద్‌అలీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి, యూత్‌అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్, వ్యవస్థాపక అధ్యక్షులు సాదు నర్సింగరావు, నర్మెట్ట యాదగిరి, సాదు రాజు, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, జంగిలి కిరణ్, మందుల సాగర్, బారపాక నవీన్, ప్రవీణ్, బర్ల కార్తిక్, సాదు సాత్విక్, ఆకులపల్లి అజయ్, నర్మెట్ట ప్రజ్వల్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బందికి దొరికిన సెల్‌ఫోన్

## -పోలీసులకు అప్పగించిన సిబ్బంది

**నల్లబెల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

కర్తవ్య నిర్వహణలో భాగంగా 108 వాహనంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి అనుకోకుండా ఓ సెల్‌ఫోన్ దొరకడంతో ఆ సెల్ ఫోను స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వి గోవర్ధన్ కథనం ప్రకారం మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఉన్నటువంటి 108 అంబులెన్స్ వాహనంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది పైలెట్ పుట్ట. కిరణ్ తో పాటు ఈఎంటి బానోతు తిరుపతి విధి నిర్వహణలో భాగంగా మండల కేంద్రం నుండి కొండాయల్ పల్లి గ్రామం వైపు వెళుతుండగా మార్గమధ్యంలోని సీఎస్ఐ చర్చ్ వద్ద ఓ మొబైల్ ఫోన్ గుర్తుతెలియని వ్యక్తులు



పడవేసుకోవడంతో సిబ్బందికి దొరికింది వెంటనే ఆ మొబైల్ ను పోలీస్టేషన్లో అప్పగించినట్లు ఎస్ఐవి గోవర్ధన్ పేర్కొన్నారు. దొరికిన సెల్ ఫోను పోలీస్టేషన్లో అప్పగించి తమ సేవా దృక్పథాన్ని చాటినందుకు గాను స్థానిక పోలీసులతో పాటు మండల ప్రజలు 108 సిబ్బందిని అభినందించారు.

# సైన్స్ ఇన్స్పైర్ అవార్డు సాధించిన గీతాంజలి విద్యార్థి

**నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్టరీ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో వివిధ రకాల నమూనాలను విద్యార్థులు రూపొందించి నేటి యువతరం సత్తాను చాటినట్లు గీతాంజలి పాఠశాలల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అన్నారు. గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ఎస్.డి. ఆసిఫ్ రూపొందించిన నమూనా స్నేక్ వైబ్రేట్ స్టిక్ ఇన్స్పైర్ ప్రాజెక్ట్ డిస్టిక్ లెవెల్లో అర్హత సాధించింది.అందుకు గాను ప్రాజెక్టు రూపొందించడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పదివేల పారితోషకంతో పాటు ప్రశంసా పత్రం అందించి విద్యార్థి చేసిన కృషిని అభినందించారు. సైన్స్ అధ్యాపకులు మన చుట్టూ ఉన్న మరియు మన ప్రతినిత్యం చేస్తున్న పనుల్లో సైన్స్ దాగుందని దాన్ని గమనించగలిగితే ఇలాంటి ఇంకా ఎన్నో గొప్ప ఆవిష్కరణలు చేయగలుగుతారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ



కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్న విద్యార్థులు విజయం సాధించిన ఆసిఫ్ ని వారి కరతాల ధ్వనులతో అభినందించారు.

# నర్సంపేట వార్త

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి




**చెన్నారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. స్థానిక జయముఖి ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ ప్లాస్టిక్ నిర్మూలనపై చెన్నారావుపేటలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. ప్లాస్టిక్ మూలంగా ఎన్నో అనార్థాలు ఎదురవుతున్నాయన్నారు. వాటికి ప్రత్యామ్నయ మార్గాలను వాడాలన్నారు. ముఖ్యంగా యువకులు విద్యార్థులు ముందుకు రావడం శుభ సూచికమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.రాకేష్, డా.పి.సంతోష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాచినపల్లిలో చలివేంద్రం ప్రారంభం



**దుగ్గొండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో పాదాచారులకు ద్విచక్ర వాహనదారులకు నీటి కోసం ఇబ్బంది పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఒరుగంటి అశోక్, బిక్షపతి, రాజు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దుగ్గొండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్లె దావఖాన వైద్యాధికారి పృథ్వీరాజ్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం హెచ్ఎల్‌పీ షాంపిల్స్ ను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో బయటికి వెళ్లే ముందు ముఖానికి రుమాలు చుట్టుకొని వెళ్లాలన్నారు. బయటికి వెళ్లి ఇంటికి రాగానే చల్లటి పానియాలు తాగవద్దన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం బుజ్జమ్మ, ఎల్టీ స్వప్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న పద్మశాలి కుల బాంధవులకు సన్మానం

భూపాలపల్లి టౌన్ , ఏప్రిల్ 10, ప్రభాతవార్త

బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రదానం చేసిన ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న పద్మశాలి కుల బాంధవులను ఆదర్శ పద్మశాలి సహకార సంఘం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని సుభాష్ కాలనీ కమిటీ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత కొన్ని రోజుల క్రితం సేవా రత్న నేషనల్ అవార్డు గ్రహీత తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమనాదుని సత్యనారాయణ , కొండా లక్ష్మణ్ బాపూజీ నేషనల్ అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు



ఎలగొండ రాజేంద్రప్రసాద్ వారి సేవలకు గుర్తించే అవార్డు పొందినందుకు గాను వారిని పట్టణ కేంద్రంలోని రామాలయంలో ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు, పెద్దలు, యువత కుల బాంధవులు భారీ సంఖ్యలో పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య ,గౌరవ అధ్యక్షుడు గోరంటల విక్రమ్ సేన, ఉపాధ్యక్షులు చీకటి తిరుపతి, గుండేటి రమేష్, కోశాధికారి కూచన కిషన్ ప్రసాద్, సహాయ కార్యదర్శులు కొట్ల అశోక్ కుమార్, వావిలాల మహేందర్, కార్యవర్గ సభ్యులు బూర్ల రమేష్, సంగం రవీందర్, కుసుమ కృష్ణమోహన్, గుండేటి సమ్మయ్య , క్యాతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు**

**పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలకు స్నేహపూర్వకంగా ఉండాలి**

టేకుమట్ల ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి. స్టేషన్ పరిశ్రమ ప్రాంతాలంతా శుభ్రంగా ఉన్న ఎస్సైని శభాష్ అన్నారు. రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వాహనను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. వన మహోత్స వ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు వాహనం కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు త్వరగా పరిశీలించాలని టేకుమట్ల ఎస్సై అమూల్యకు సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో స్నేహపూర్వక మెలిగి వారి సమస్య లను వేగవంతంగా, పారదర్శకంగా పరిశీలించాలని పోలీస్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, టేకుమట్ల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా బానోతు రవీందర్

రేగొండ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని రామన్నగూడెం తండాకు చెందిన బానోతు రవీందర్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలుగా పనిచేస్తున్న తనను గుర్తించి పదవి ఇచ్చినందుకు బానోతు రవీందర్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్, మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.



## కోటగుళ్ళలో ఎంజెపి విద్యార్థుల సందడి

**శివనామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

**ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా 800 మంది విద్యార్థుల సందర్శన శిల్పకళా వైభవాన్ని వివరించిన ఉపాధ్యాయులు**

గణపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

చారిత్రక కట్టడాలు, అద్భుత శిల్పకళా సౌందర్యానికి నిలయమైన గణపురం కోటగుళ్ళను శుక్రవారం విద్యార్థుల బృందం సందర్శించింది. హనుమకొండ జిల్లా కమలాపురం పిఎం శ్రీ ఎంజెపి (మహాత్మా జ్యోతిబా పూలే) బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన సుమారు 800 మంది విద్యార్థులు ఎక్స్ పోజర్ విజిట్‌లో భాగంగా ఈ ఆలయానికి విచ్చేశారు.

**అబ్బురపరిచిన శిల్పకళ...:** కాకతీయుల కాలం నాటి విశిష్ట శిల్పకళా సంపదను చూసి విద్యార్థులు అబ్బురపడ్డారు. ఆలయ గోడలపై చెక్కిన ఆకృతులు, శిల్పకట్టడాల ప్రత్యేకతలను ఉపాధ్యాయులు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. మన పూర్వీకుల నైపుణ్యాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని ఈ పర్యటన ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు...:** విద్యార్థుల రాకతో కోటగుళ్ళ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు విద్యార్థులకు సంప్రదాయబద్ధంగా స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తాడూరి రవీందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం కూడా పూజా కార్యక్రమాల్లో పాల్గొంది.

**మారుమోగిన శివనామస్మరణ...:** దర్శనం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఆలయ ఆవరణలో ఓం నమః శివాయ అంటూ పంచాక్షరీ మంత్రాన్ని పఠించారు. విద్యార్థుల శివనామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తితన్మయత్వంతో మార్మోగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు కోటగుళ్ళ అందాలను తమ కెమెరాల్లో బంధించడమే కాకుండా, ఉపాధ్యాయులతో కలిసి సామూహిక ఛాయాచిత్రాలు తీసుకుని సందడి చేశారు. ఒకేసారి 800 మంది విద్యార్థులు హాజరు కావడంతో ఆలయానికి కొత్త శోభ సంతరించుకుంది.

## సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్యను పరామర్శించిన టీఎస్‌జేయూ నేతలు

గణపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు శుక్రవారం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్యను ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకున్న సమ్మయ్య ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గాంధీనగర్‌లో ఉన్న తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా టీఎస్‌జేయూ నేతలు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. పాత్రికేయ రంగంలో ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ, సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పాపుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, నేతలు దొమ్మటి రవీందర్, గట్టు రవీందర్ పాల్గొన్నారు.

## తహసిల్దార్ కలిసిన గిద్దె ముత్తారం సర్పంచ్

చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



మండలంలోని గిద్దె ముత్తారం సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ తహసిల్దార్ వసంతరావును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ వసంతరావును కలిసి గ్రామంలో ఉన్న సమస్యలను వివరించారు. అనంతరం తహసిల్దార్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగరావు, నాయకుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా దొంతుల శ్రీనివాస్

టేకుమట్ల ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా, టేకుమట్ల మండలంలోని గరిమెళ్ళపల్లి గ్రామానికి చెందిన దొంతుల శ్రీనివాస్ ను నియమించినట్లు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ. నా మీద నమ్మకంతో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా అవకాశం కల్పించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కర్షకరత్న నేషనల్ అవార్డుకు సామల వెంకటేశ్వర్లు ఎంపిక

చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



కర్షకరత్న నేషనల్ అవార్డుకు మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన సామల వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం బహుజన సాహిత్య అకాడమీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సెలక్షన్ కమిటీ సభ్యుడు వంగ కుమారస్వామి తెలిపారు. ఈనెల 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బి ఎస్ ఏ నేషనల్ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. సామల వెంకటేశ్వర్లు సేంద్రియ ఎరువుల విధానంతో ఆర్గానిక్ వ్యవసాయం, కూరగాయల సాగులో అధిక దిగుబడి తో పంటలు పండిస్తూ మండలం లో ఆదర్శ రైతుగా నిలిచినట్లు కుమారస్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో వాడ సమ్మిరెడ్డి, కన్నబోయిన తిరుపతి, ఇంచర్ల హరీష్, బూర రాజు, ఒట్నాల శ్రీహరి లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యవర్గంలో మధు వంశీకి కీలక పదవి

చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గాన్ని ఇటీవల అధిష్ఠానం ప్రకటించింది. మండలంలో ని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముకిరాల మధు వంశీకి జిల్లా కార్యవర్గంలో కీలక పదవి దక్కింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముకిరాల మధు వంశీ ని నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. తన నియామకానికి కృషిచేసిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, జిల్లా మండల నాయకులకు మధు వంశీ కృతజ్ఞతలు తెలిపారు. అయితే జిల్లా ప్రధాన కార్యదర్శి గా మధు వంశీ రెండవ సారి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యేను కలసిన టీపీసీసీ వైద్య విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ

**-ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ వీరన్ననాయక్**

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్10,ప్రభాతవార్త:**





టీపీసీసీ వైద్య విభాగంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ప్రముఖ దంత వైద్యనిపుణులు డాక్టర్ వీరన్నానాయక్ నియామకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ జిల్లా కోఆర్డినేటర్ ఎం.డి అమేజ్, డిసిసి అధ్యక్షురాలు ఉమా, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీపీసీసీ జిల్లా కోఆర్డినేటర్ అమేజ్‌ను శాలువాతో సత్కరించి తన నియామకానికి సహకరించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో వీరన్ననాయక్ చేసిన సేవలకు గాను ఈ పదవి వరించిందని పదవి వన్నె తెచ్చే విధంగా కృషిచేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండి శ్రీను, డాక్టర్ కరుణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిదిరాల జ్ఞానేశ్వర్, లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

# సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్10,ప్రభాతవార్త:**



సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిచాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముబిన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఏ బకాయిలను ఏకకాలంలో చెల్లించి ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తమ కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన మాటకు చిత్తశుద్ధి ఉంటే కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగమణి, రాష్ట్ర నాయకులు ఆవునూరి రవి, శ్రీకాంత్ నాయక్, ఎం.డి రఫిక్, లక్ష్మికాంత్, నాగరాజు, రోహిత్, వీరన్న, దస్తగిరి, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పారాక్వాట్ గడ్డిమందు విక్రయిస్తే కఠిన చర్యలు

**-జిల్లా వ్యవసాయ అధికారిణి బి.సరిత**

**బయ్యారం,ఏప్రిల్10,ప్రభాతవార్త:**

పారాక్వాట్ గడ్డిమందును విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని బి.సరిత అన్నారు. శుక్రవారం బయ్యారంలోని మన గ్రోమోర్, శ్రీలక్ష్మి గణేష్ ఎరువుల దుకాణం, కొత్తపేటలోని మదీనా ట్రేడర్స్, కంబాలపల్లి సొసైటి వద్ద ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి ఎరువుల నిల్వలు, విక్రయ విధానం, రైతులకు సరఫరా పరిస్థితులను సమీక్షించారు. మండలంలోని ఎరువుల డీలర్లు ఎవరు కూడా కలుపుమందు పారాక్వాట్‌ను విక్రయించకూడదని ఆదేశించారు. అనంతరం కస్తూరి నగరం, కంబాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు ప్రక్రియ, తేమశాతం పరీక్షలు, తూకం విధానం రైతులకు చెల్లింపులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారి కే.రాజు, ఏఈవోలు ఫయాజ్, నాగరాజు సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# గంధంపల్లి రామాలయాన్ని పరిశీలించిన ఎండోమెంట్ అధికారులు

**బయ్యారం,ఏప్రిల్10,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గంధంపల్లి కోదండ రామాలయాన్ని 43రిజిస్ట్రేషన్ చేయడానికి ఎండోమెంట్ అధికారులు పలు అంశాలను పరిశీలించారు. సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ఆలయ రిజిస్ట్రేషన్ కోసం అధికారులను అభ్యర్థించగా మర్రిగూడెం దేవాలయ ఈవో సత్యనారాయణ, ఎండోమెంట్ శాఖ ఇన్‌స్పెక్టర్ అనిల్ శ్రీకోదండరామాలయాన్ని సందర్శించి 43రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఆస్తి వివరాలు, యాజమాన్య హక్కులు, ఇతర సంబందిత పత్రాలను, ఆలయ కమిటీ ఏర్పాటు వివరాలను పరిశీలించారు. ఆలయ రిజిరస్టేషన్ ప్రక్రియకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, వార్డు సభ్యులు చల్ల సురేష్, గ్రామ పెద్దలు కండిపినేని సుధాకర్, వెంకటేశ్వర రావు, వెంకటరామరాజు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఉదయ్‌కుమార్, మల్లికార్జున్, నరేష్, అర్చకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు త్రాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలి

**గార్ల,ఏప్రిల్10,ప్రభాతవార్త:**

వేసవికాలం తీవ్రమైన ఎండలతో చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోవడంతో పశువులకు, జంతువులకు త్రాగునీరు లేకపోవడంతో అలమటిస్తున్న తరుణంలో పెద్ద కిష్టాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగావత్ రాంసింగ్ నాయక్ మానవతా దృక్పథంతో గ్రామ శివారులో మూడు ప్రాంతాలలో పశువులు, జంతువులు, పక్షులకు త్రాగునీటి కోసం మూడు ప్రాంతాలలో నీటి ట్యాంకులు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్థుల కోసం మూడు ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ రాంసింగ్‌నాయక్ తెలిపారు. దీంతో గ్రామస్థులు రాంసింగ్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# బూత్ లెవల్ ఎజెంట్లను నియమించాలి

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్10,ప్రభాతవార్త:**



జిల్లాలో త్వరలో జరుగబోయే ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరుపున అధికారికంగా పాల్గొనేందుకు ప్రతి పోలింగ్ బూత్‌లో బూత్ లెవల్ ఏజెంట్ లను నియమించాలని టిపిసిసి జిల్లా కోఆర్డినేటర్ ఎం.డి అవేజ్, డిసిసి జిల్లా అధ్యక్షురాలు ఉమామురళినాయక్‌లు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్‌ఏ నియామక సన్నాహక సమావేశంలో వారు బిఎల్‌ఏ లకు సంబందించి ధరఖాస్తు ఫారాలు, ప్రొఫార్మలను అందించినట్లు వారు తెలిపారు. డిసిసి కార్యవర్గం, బ్లాక్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ డెలివరీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-తహశీల్దారు నాగరాజు**

**బయ్యారం,ఏప్రిల్10,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో గ్యాస్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దారు నాగరాజు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలకేంద్రంలోని రాజరాజేశ్వరి హెచ్.పి గ్యాస్ ఏజెన్సీలో బుకింగ్, గోడౌన్‌లో నిల్వ, డెలివరి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ గ్యాస్ అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికావోద్దని గ్యాస్ వినియోగదారులకు సూచించారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి నిర్ణిత గడువులో గ్యాస్ అందించడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ వెంట ఆర్.ఐలు ఉపేందర్, సందీప్ తదితరులు ఉన్నారు.

# రెండు బైక్‌లు ఢికొనడంతో యువకునికి తీవ్ర గాయాలు

**గార్ల,ఏప్రిల్10,ప్రభాతవార్త:**



రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢికొన్న ప్రమాదంలో గార్ల మండల యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితె మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన యువకుడు ఇమ్మడి సిద్దు ద్విచక్ర వాహణంపై గార్లకు వస్తున్న క్రమంలో సీరోలు మండల శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢికొనడంతో యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం మేరకు 108వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కొరకు వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతులు పండించిన ప్రతి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

**ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ చొరవతోనే మక్కల కొనుగోలు కేంద్రం**

**తొర్రూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్**

నర్సింహుల పేట,ఏప్రిల్10 ప్రభాతవార్త

రైతులు పండించిన ప్రతిపంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో మొక్కజొన్నల సాగు పెరిగిందని దీంతో కొనుగోలు కేంద్రాన్ని తొలిసారిగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కృషితోనే నర్సింహులపేటలో ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సమ్మెట రాముగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జినుకల రమేష్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గుగులోత్ బాబురావు, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు పెదమాముల యాకయ్య ,రామంజపురం సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హరిలాల్, రైతులు అలువాల నవీన్, ,కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, బొమ్మిశెట్టి వెంకన్న, నెలకుర్తి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



# దాహార్తిని తీరుస్తున్న అమ్మ జ్ఞాపకం!

**అయ్యగారిపల్లిలో బాటసారుల కోసం చలివేంద్రం ఏర్పాటు**

**సర్పంచ్ శోభన్ సేవాదృక్పథంపై ఎస్సై కరుణాకర్ ప్రశంసలు**

ఇనుగుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

మండుతున్న ఎండల్లో బాటసారికి గుక్కెడు నీళ్లు ఇస్తే.. ఆ పుణ్యం అంతాఇంతా కాదు. సరిగ్గా ఇదే ఆలోచనతో, తన మాతృమూర్తి స్వర్గీయ మలిశెట్టి పద్మ 23వ వర్ధంతి సందర్భంగా అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్ ఓ ఆదర్శవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల కోసం ఖిచలివేంద్రాన్నిఖి ఏర్పాటు చేసి అమ్మపై ఉన్న ప్రేమను, తన సేవా గుణాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్సై కరుణాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఎండల్లో అలసిపోయిన వారికి ఈ చలివేంద్రం ప్రాణదాతగా నిలుస్తుందని, కేవలం శిలా ఫలకాల మీద పేర్లు చెక్కడం కాకుండా ఇలా ప్రజల దాహం తీర్చడంలో తల్లిని చూసుకోవడం నిజమైన వారసత్వం అని ఎస్సై ప్రశంసించారు. పదిమందికి కడుపునిండా భోజనం పెట్టడం, దాహం తీర్చడంలోనే తన తల్లి ఆనందం వెతుక్కునేవారని సర్పంచ్ శోభన్ భావోద్వేగంగా చెప్పారు. అయ్యగారిపల్లి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఈ నీటి కేంద్రం వల్ల నిత్యం వేలాది మంది ప్రయాణికులకు వేసవి తాపం నుండి చల్లని ఉపశమనం లభించనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొణతం వెంకన్న, మాజీ ఎంపీటీసీ మాలోత్ మంగ్యా, మలిశెట్టి శ్యామ్, బొల్లు సంపత్, మిట్టు వీరన్న, కోరుకొండ కుమార్, శ్రీరాం వీరేందర్, హర్షవర్ధన్, మలిశెట్టి నాగేష్, సోమయ్య, హరిబాబు, దొమ్మటి రాజు, పూజారి వెంకన్న తదితర గ్రామ ప్రముఖులు, యువత పాల్గొన్నారు.



# వెంకటేశ్వర్లుకు వెంటనే కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి!

**సీనియర్లను విస్మరిస్తే పార్టీకి చీకటే..**

**కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు**

ఇనుగుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసి, ప్రతిపక్షాల వేధింపులను సైతం ఎదుర్కొన్న సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు దక్కాల్సిందేనని దిశా కమిటీ మెంబర్ గుజ్జునూరి బాబురావు స్పష్టం చేశారు. నెల్లికుదురు మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్లు నిస్వార్థ సేవలను గుర్తించి, ఆయనకు తక్షణమే రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవిని కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో బాబురావు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న నమ్మకమైన సైనికులను విస్మరిస్తే.. భవిష్యత్తులో కాంగ్రెస్ మనుగడ అంధకారమవుతుందని బాబురావు హెచ్చరించారు. పార్టీలో వర్గపోరు, గ్రూపు తగాదాలను పక్కనా ఎట్టి, నిరంతరం ప్రజల కోసం శ్రమించే వారికే పదవులు దక్కాలని ఆయన ఆకాంక్షి ంచారు. జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న వెంకటేశ్వర్లుకు చైర్మన్ గిరీ ఇస్తే.. అది కేవలం ఒక వ్యక్తికి దక్కే గౌరవం కాదని, యావత్ జిల్లా కేడర్‌కు కొత్త ఊపిరి పోసినట్లు అవుతుందని కుండబద్దలు కొట్టారు. అధికారం లేనప్పుడు పార్టీ కోసం ప్రాణాలిచ్చిన వారిని ఇప్పుడు పట్టించుకోకపోవడం ధర్మమేనా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్, జిల్లా అధ్యక్షురాలు ఉమాదేవిలకు బాబురావు సవినయంగా, సూటిగా పలు ప్రశ్నలు సంధించారు. నిజమైన రాజకీయమంటే కష్టపడే కార్యకర్తకు అండగా నిలవడమేనన్న బాబురావు వ్యాఖ్యలకు స్థానిక కాంగ్రెస్ శ్రేణులు విశేష మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉప సర్పంచ్ తమ్మడపల్లి యాదగిరి, వార్డు సభ్యులు గుజ్జునూరి శ్రీకాంత్, గుజ్జునూరి యశోద, మాంకాలి అనుష, నకరకంటి రమ తదితరులు పాల్గొన్నారు.



# జీవాల ఎదుగుదలకు మిశ్రమ దాణా

**తప్పనిసరి పెంపకందారులకు ఇనుగుర్తి**

**పశువైద్యాధికారి డాక్టర్ ఎం. రవీందర్ సూచన**

ఇనుగుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

గొర్రెలు, మేకల వేగవంతమైన ఎదుగుదల, మెరుగైన ఆరోగ్య పరిరక్షణ కోసం పెంపకందారులు వాటికి తప్పనిసరిగా మిశ్రమ దాణాను అందించాలని ఇనుగుర్తి పశువైద్యాధికారి డాక్టర్ ఎం. రవీందర్ సూచించారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జీవాలను కేవలం బయట దొరికే మేతపైనే ఆధారపడి మేపడం వల్ల వాటికి అవసరమైన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా అందవని, తద్వారా అవి త్వరగా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించడానికి రైతులు తమ ఇళ్ల వద్దే స్వయంగా, నాణ్యమైన మిశ్రమ దాణాను సులభంగా తయారు చేసుకోవచ్చని డాక్టర్ సూచించారు. మొక్కజొన్నలు, బియ్యపు నూకలు, తౌడు, తగినంత ఉప్పును సరైన పాళ్లలో కలిపి ఈ దాణాను రూపొందించుకోవాలని వివరించారు. ఈ విధమైన పోషకాలతో కూడిన మిశ్రమ ఆహారాన్ని ప్రతిరోజూ అందించడం వల్ల జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి అమాంతం పెరిగి, అవి ఎంతో బలిష్ఠంగా తయారవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రానున్న వేసవి కాలంలో తీవ్రమయ్యే మేత కొరతను అధిగమించడానికి, అలాగే చిన్న గొర్రె పిల్లల ఆరోగ్యానికి ఈ దాణా పద్ధతి ఎంతో లాభదాయకంగా ఉంటుందని వివరించారు. పెంపకందారులు ఈ సూచనలు పాటిస్తూ తమ జీవాలను కాపాడుకోవాలని దిశానిర్దేశం చేశారు.

# కార్యకర్త కష్టం వస్తే అండగా ఉండి ఆదుకుంటా

**మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

నరసింహుల పేట ఏప్రిల్ 10 ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలో ఏ కార్యకర్త కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మంద జగన్ గురువారం పాముకాటుకు గురై మహబూబాద్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొతున్నాడని తెలిసిన వెంటనే శనివారం ఏరియా హాస్పిటల్ లో పరామర్శించి ఆరోగ్య సంక్షేమను అడిగి తెలుసుకున్నారు.




# హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

**మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్**

నరసింహుల పేట ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గాంధీ రెడ్డి సత్యమ్మ కుమార్తె శ్రావణి ఉదయ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అధికారులకు రావడానికి అంతులేని



హామీలు ఇచ్చి అధికారులకు వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని విస్మరించారన్నారు ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజా సమస్యల పరిష్కార సాధన కోసం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి సర్పంచ్ రాధికా రమేష్ మాజీ సర్పంచ్ నరసయ్య జోగి రమేష్ పాల్గొన్నారు.

# అదరగొట్టిన 'భాస్కర్' దిగుబడి..

**ఆకట్టుకున్న క్షేత్ర ప్రదర్శన....**

**ఇనుగుర్తిలో మొక్కజొన్న క్షేత్రాన్ని పరిశీలించిన**

**140 మంది రైతులు గాలివానలనూ తట్టుకునే సత్తా ఈ రకం సొంతం:**

**టీఎస్ఎం నాగేంద్రబాబు**

ఇనుగుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

సరైన విత్తనాన్ని ఎంచుకుంటే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని ఇనుగుర్తికి చెందిన రైతు నాగలి సంపత్ నిరూపించారు. ఆయన సాగు చేసిన అంకూర్ కంపెనీకి చెందిన భాస్కర్ రకం మొక్కజొన్న క్షేత్రాన్ని శుక్రవారం సుమారు 140 మంది రైతులు సందర్శించారు. క్షేత్రస్థాయిలో పంట ఎదుగుదల, అద్భుతమైన దిగుబడిని కళ్లారా చూసిన తోటి అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో టీఎస్ఎం నాగేంద్రబాబు పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, గాలివానలను తట్టుకుని నిలబడే సామర్థ్యం భాస్కర్ రకం మొక్కజొన్నకు ఉందన్నారు. కంకి కింది నుంచి చివరి వరకూ గింజలు నిండుగా ఏర్పడటమే కాకుండా, ఆకర్షణీయమైన రంగును కలిగి ఉండటం దీని ప్రత్యేకత అని వివరించారు. ఈ నాణ్యత వల్ల మార్కెట్‌లో వ్యాపారులు దీనిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతారని, తద్వారా రైతులకు అత్యధిక ధరతో పాటు మంచి లాభాలు చేకూరుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ మద్దెల బిక్షపతి గౌడ్, ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము మొక్కజొన్న సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలపై రైతులకు పలు విలువైన సూచనలు చేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు ఆదర్శ రైతులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.





## సిఐ ని సన్మానించిన నాయకులు

*గూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

ఇటీవల గూడూరు సిఐగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వినయ్



కుమార్ ను మండలంలోని మట్టేవాడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసం వీరస్వామి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వాసం సమ్మయ్య నెక్కొండ ఏఎంసి వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, సదానందం, లింగాల చంద్రయ్య, సోలం ప్రవీణ్, ఎట్టి రాజు పాల్గొన్నారు.

## సమాజ సేవ తోనే గుర్తింపు

*కేసముద్రం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

సామాజిక సేవలు చేయడం ద్వారా మంచి గుర్తింపు లభిస్తుందని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో కేసముద్రం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాము



చదువుకునే రోజుల్లోనే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని అవగాహన పెంచుకొని 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో క్రాంతి, ఎమ్మార్వో, సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి, ఎం పి ఓ హరీష్, డిస్టిక్ కన్వీనర్ అనిల్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున, ఉప సర్పంచ్ ఆలు నాయక్, అరుణ్, ఎన్ఎస్ఎస్ పిఒ రమేష్ నాయక్, గ్రామ యువకులు ఉదయ్, రుషికేశ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మైసయ్య, ప్రవీణ్, యాదగిరి, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు

*గూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

మండలంలోని అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం నూతనంగా సరఫరా చేసిన మొబైల్ ఫోన్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ మేరకు గూడూరు లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ చేతులమీదుగా ఈ మొబైల్ ఫోన్ల పంపిణీ ప్రక్రియ చేపట్టారు. మండలంలో మొత్తం 117 మంది అంగన్వాడీ టీచర్లకు కొత్త సెల్ ఫోన్లు అందజేసినట్లు సిడిపిఓ నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో జయకృష్ణ, సూపర్వైజర్స్ జ్యోతి, రాజేశ్వరి, కళావతి, శ్యామల, విజయ కుమారి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు



## నియోజకవర్గ సాధనకు దశల వారి కార్యక్రమాలు

*గూడూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమంలో భాగంగా గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా సాధించుకునే దిశగా దశర వారి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జేఏసీ ప్రతినిధులు వెల్లడించారు. గూడూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జేఏసీ ఏర్పాటు తర్వాత సభల నిర్వహణ వరధి పత్రాల అందజేత నిర్వహించడం



జరిగిందని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి నియోజకవర్గ ఏర్పాటు కొరకు తీర్మానాలు చేసి ప్రభుత్వాలకు పంపించడం జరుగుతున్నదని అన్నారు. ఈనెల 13న జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసేందుకు చేపడుతున్న చలో మానుకోట కార్యక్రమానికి మండల నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. గూడూరు ను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి గల ఆవశ్యకత, చరిత్ర గురించి అధికారులకు, ప్రభుత్వాలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని మండలాలు అభివృద్ధిని సాధించాలంటే గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ మెరెడ్డి సురేందర్ తో పాటు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కత్తి స్వామి, నూకల సురేందర్, చెల్పూరు వెంకన్న, ఆరే వీరన్న, జలగం సంపత్ రావు, గుర్రపు యాకాంబరం, ఐలబోయిన సమ్మక్క, జోగ రణధీర్, కాలుసాని వేణుమాధవ్ రెడ్డి, బెజ్జం రమేష్, రాసమల్ల వెంకటేశ్వర్లు, కటార్ సింగ్, కట్ల విష్ణు, రవిసింగ్ రాథోడ్, తులసిరామ్, బ్రహ్మాచారి, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గో సంరక్షణ.. మనందరి బాధ్య దేశవ్యాప్తంగా గోవధను నిషేధించాలి

### గోమాత గౌరవ ప్రచార యాత్ర లో భూనేటి కిషన్ రెడ్డి డిమాండ్

*ఇనుగుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:*

హిందూ సంప్రదాయంలో నిత్యం పూజలందుకునే గోమాతను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గోమాత గౌరవ ప్రచార యాత్ర ఐదు జిల్లాల ఇన్‌చార్జి భూనేటి కిషన్ రెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం నాడు ఈ యాత్ర చిన్ననాగారం గ్రామానికి చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగిం చారు. ప్రతి ఇంట్లో ఆవులను పెంచే సంస్కృతి పల్లెల్లో తిరిగి వెల్లివిరి యాలని ఆయన ఆకాంక్షించారు. గోవు ఉన్న చోట లక్ష్మీ కటాక్షంతో పాటు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని ఆయన స్పష్టం చేశారు. గోమాతను పూజించడమే కాకుండా, వాటి పోషణ పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా గోవధను కఠినంగా నిషేధించాలని కిషన్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గోవుల రక్షణ, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా గో సంరక్షణ మంత్రిత్వ శాఖ తో పాటు జాతీయ స్థాయిలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అలాగే, రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు, ప్రజలకు స్వచ్ఛమైన వస్తువులు అందించేందుకు గో ఆధారిత ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను విస్తృతంగా నెలకొల్పాలని కోరారు. గో సంరక్షణకు సంబంధించిన ఈ ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లోని తహశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలని గో ప్రేమికులు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ యాత్రకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పంజాల దేవరాజు కవిత దంపతులతో పాటు గ్రామ మాజీ ఉప సర్పంచ్ నాయిని కొమురయ్య యాదవ్, మాదాటి శంకర్ గౌడ్, పంజాల నాగరాజు గౌడ్, పోలోజు వజ్రమ్మ, పోలోజు పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.






## జాతర పోస్టర్ ఆవిష్కరణ

*కొత్తగూడ, ఏప్రిల్ 10, ప్రభాత వార్త*

మండలం లోని వేలుబెల్లి గ్రామం లో ఈనెల 22,23,24 తేదీల్లో



నిర్వహించే పమిడి పడగ రాజు, సడలమ్మ పెద్ద వేల్పు జాతరను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం జాతర పోస్టర్ల ను ఆవిష్కరించారు. అనంతరం తల్పుతులు ధనుసరి సారయ్య, రాకేష్ కొమ్మలు, రామయ్య మంకిడి సతీష్, ఆగబోయిన రవి, వడ్డే దారం సమ్మయ్య లు మాట్లాడుతూ 22న మొదటి రోజున ఒక్కపొద్దు గుడి శుభ్ర పరుచుట 23న దుబ్బ పానుపు తెచ్చుట అనంతరం రాత్రి తెల్లవార్లూ జాగర పట్టుట 24న తెల్లవారు సమయం లో హారానికి వెళ్ళుట దేవుళ్ళకు నైవేద్యం పెట్టి జాతర ముగించటం జరుగుతుందని తెలియజేశారు.

## ములుగులో జరిగే ర్యాలీకి తరలి వెళ్లాలి

*గంగారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

ఈనెల 11న ములుగు జిల్లాకు తొలిసారిగా విచ్చేస్తున్న టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాక సందర్భంగా ఘన స్వాగతం తెలియజేస్తూ



నిర్వహించే భారీ ర్యాలీకి గంగారం మండలం నుండి పెద్దెత్తున తరలి వెళ్లాలని గంగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన రాక సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు గట్టమ్మ తల్లి దేవాలయం నుంచి డిఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీలో పాల్గొని, అనంతరం నిర్వహించనున్న సభలో పాల్గొని వియవంతం చేయలని మండలంలోని అన్ని గ్రామాల గ్రామకమిటీ అధ్యక్షులు, సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, నాయకులు తరలిరావాలని కోరారు.

## ఎండల తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తీగలవేణి, అయోధ్య పురం పీహెచ్సీల వైద్యాధికారులు వోర రాంబాబు, పవన్ కుమార్ లు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హీట్ వేవ్ పై శుక్రవారం నిర్వహించిన మండల టాస్క్ ఫోర్స్ సమావేశంలో వారు మాట్లాడారు. ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉన్నందున ప్రజలు అవసరం ఉంటేనే తప్ప బయటకి రాకూడదని, ఒకవేళ బయటికి వస్తే తలకు కాటన్ టవల్ కట్టుకొని బయటికి రావాలని, తప్పని పరిస్థితిలో బయటికి వస్తే 11 గంటల లోపే పని ముగించుకొని తిరిగి ఇంటికి రావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటిలో మట్టి కుండలలోని చల్లని నీటిని తాగాలని, ఆరోగ్య సబ్ సెంటర్లలో అందుబాటులో ఉండే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో సత్యనారాయణ, ఏఓ అబ్దుల్ మాలిక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆయుష్ దినోత్సవం

## -పాల్గొన్న కలెక్టర్ స్నేహాశబరీష్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో శుక్రవారం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ ముఖ్య అతిథిగా హాజరై హనిమాన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిభిరంలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద మొక్కల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి తులసి, వేప, ఉసిరి ద్వారా ఉత్పత్తి అయ్యే మెడిసిన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయుష్ ఆయుర్వేద, హోమియోపతి, యునాని సేవలు



వినియోగించుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని గురుకుల పాఠశాలల్లో, వసతిగృహాల్లో యోగా శిక్షణ తరగతులు ఉదయం 6.30 నుండి 7.30వరకు నిర్వహించామని పెర్కొన్నారు. హోమియో వైద్య విధాన స్థాపకులు డాక్టర్ శామ్యూల్ హనిమాన్ జన్మదినం సందర్భంగా ఈ రోజు హోమియో దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ శిభిరంలో 384మంది వైద్య సేవలు పొందారని, జిల్లాలో 10 ఆయుష్ డిస్పెన్సరీ ఉన్నాయని వాటి ద్వారా ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రం తదితర ప్రదేశాల్లో ఔషద మొక్కలను నాటితే ఉపయోగపడుతుందని అందుకు సంబందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ శిభిరంలో డియంహెచ్‌వో రవిరాథోడ్, వైద్యులు చైతన్య, రామకృష్ణ, కిరణ్‌కుమార్, వసుందర దేవి, శంకర్, శ్రావణ్‌కుమార్, సిబ్బంది ఇందుమతి, పద్మ, అశోక్, సంజయ్, మోహన్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రసాద్, డాక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా ఆయుష్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని జయించేందుకు యోగా అద్భుతమైన సాధనం

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

యోగా సాధన ద్వారా శారీరకంగా మానసికంగా ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్య వారోత్సవం మరియు హోమియోపతి డేని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియోపతి వైద్య విధాన పితామహుడు డా. క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యూయెల్ హానెమాన్ 271వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఒత్తిడి జయించడానికి



యోగా అద్భుతమైన సాధనమని తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పక సాధన చేసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆయుష్ సేవలను ప్రజలకు మరింత చేరువచేయడాని ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎస్పి సిరిశెట్టి సంకీర్త మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలు వత్తిడి లేని జీవనం సాగించేందుకు యోగా చక్కగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యతను వివరించారు. యోగ సెషన్ అనంతరం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆయుష్ వైద్యులు డా. తనూజా రాణి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి మ్మ, మునిసిపల్ చైర్మన్ బుర్ర కొమ్మురయ్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ లక్షీ మ్మ రాజయ్య, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, ఆయుష్ జిల్లా వైద్య బృందం, యోగా ఇన్‌స్ట్రక్టర్లు, నర్సింగ్ విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం

## శాఖల సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించాలి

## కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష

**కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**





కాటారం డివిజన్ పరిధిలోని అటవీ మరియు రెవెన్యూ భూములకు సంబంధించిన ఏళ్ల నాటి సమస్యలను పరిష్కరించడానికి రెండు శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో కలిసి మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, బుల్క్ భూ వివాదాలపై ఆయన సమగ్రంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అటవీ మరియు రెవెన్యూ భూముల సరిహద్దుల నిర్ధారణలో నెలకొన్న అస్పష్టత వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, దీనిని అధిగమించడానికి సంయుక్త సర్వే నిర్వహించడం కీలకమని పేర్కొన్నారు. ఈ వివాదాల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రతి భూ సమస్యను పారదర్శకంగా పరిశీలించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సర్వే నిర్వహించే సమయంలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ మరియు అటవీ శాఖల మధ్య సమన్వయం పెంచడం ద్వారానే పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం మండలాల వారీగా ఉన్న వివాదాస్పద భూముల వివరాలను మ్యాపుల ద్వారా పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎఫ్.డి.ఓ సందీప్ , కాటారం డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సర్వే విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భూ కబ్జాపై అధికారుల ఉక్కుపాదం

## అక్రమ నిర్మాణం కూల్చివేత..!

## ఇబ్రహీంపల్లిలో అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేసిన అధికారులు

## రెవెన్యూ, పోలీసుల సమన్వయంతో భూ ఆక్రమణ తొలగింపు

## బాధితుడికి జరిగిన సరైన న్యాయం..!

**కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామపంచాయతీ శివారులో అక్రమంగా భూమిని కబ్జా చేసి నిర్మించిన కట్టడాన్ని రెవెన్యూ మరియు పోలీసు అధికారులు శుక్రవారం భారీ బందోబస్తు మధ్య కూల్చివేశారు. వివరాల్లోకి వెళ్తే..ఇబ్రహీంపల్లి గ్రామ శివారులోని ఒక వ్యక్తికి సంబంధించిన భూమిని పొట్టపోచం అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకున్నాడు. అంతేకాకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా అందులో గృహ నిర్మాణాన్ని కూడా చేపట్టాడు. దీనిపై బాధిత యజమాని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో సదరు భూమికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సదరు భూమి పొట్ట పోచంకు చెందదని, అతను అక్రమంగా కబ్జా చేసి నిర్మాణం చేపట్టాడని స్పష్టమైంది. భూమి యొక్క అసలు యజమానిని గుర్తించిన అధికారులు, అక్రమంగా వెలిసిన నిర్మాణాన్ని తొలగించాలని నిర్ణయించారు. అక్రమ కట్టడం కూల్చివేత...రెవెన్యూ మరియు పోలీసు అధికారుల సమన్వయంతో, జేసీబీ సాయంతో అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ఇతరుల భూములను లేదా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూ కబ్జాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బందితో పాటు దళిత సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. బాధితుడికి న్యాయం చేసిన అధికారులను దళిత సంఘాల నేతలు ఈ సందర్భంగా అభినందించారు.

# ఆర్ట్స్ కళాశాలలో యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహణ



**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం "ప్రజా పాలన – ప్రగతి పాలన" కార్యక్రమం భాగంగా యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన పెంపొంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటరీ విధానం కీలకస్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్ నిర్వహణ విధానం, చర్చలశైలి, చట్టాల రూపకల్పన ప్రక్రియ గురించి యువతకు స్పష్టమైన అవగాహన అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యువతలో బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని వివరించారు. యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు సభ్యులుగా, స్పీకర్ పాత్రలుగా వ్యవహరించి పార్లమెంటరీ చర్చలను అనుకరించారు. వివిధ సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చలు నిర్వహించి తమ వాక్చాత ుర్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్యలపై అవగాహన, తర్కబద్ధ ఆలోచనాశక్తి మరింత బలపడు తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ జితేందర్, డాక్టర్ సరిత, డాక్టర్ శేషు, శ్రీలత, డాక్టర్ నహీదా పర్వీన్, సరిత పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధిపై అవగాహన

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

ప్రభుత్వ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు వరంగల్‌లోని బాలుర పాలిటెక్నిక్, బాలికల పాలిటెక్నిక్, స్టేషన్ ఘనాపూర్ పాలిటెక్నిక్ విద్యార్థులకు కెరీర్ అభివృద్ధి, నైపుణ్యా భివృద్ధి, ఉపాధి అవకాశాలు, సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. భిక్షాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల బోధనా సిబ్బంది వరంగల్ బాలుర పాలిటెక్నిక్, బాలికల పాలిటెక్నిక్, స్టేషన్‌ఘన్‌పూర్ పాలిటెక్నిక్ విద్యార్థులకు మెంట రింగ్ కూడా నిర్వహిం చినట్లు ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ మహిళా ఇంజ నీరింగ్ కళాశాల నూతన విద్యా పోకడలను విద్యార్థులకు అందిం చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ బాలుర పాలిటెక్నిక్‌కు అధ్యా పకులు కే. వాణిశ్రీ, టి. స్వప్న ఎం.సురేందర్, ఎస్. సాహితి పాల్గొన్నట్లు వెల్లడించారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా

**తరిగొప్పుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన చిలువేరు రమేష్ ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందగా పదవ తరగతి ఎస్ఎస్‌సి బ్యాచ్ 2009-10 సంవత్సరానికి చెందిన స్నేహితులు అందరూ కలిసి మృతునికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని విషయం తెలుసుకొని పిల్లల పేరుమీద రూ.45వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయడానికి ముందుకొచ్చారు. కార్యక్రమంలో ఏదునూరి కరుణాకర్, సురేష్, రవి, శ్రీధర్, కనకరాజు, రాజు, కళింగరాజు, అనిల్, రేణుక, హేమలత, మడికొండ రమ్య, మౌనిక, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



అనుమానస్పద స్థితిలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని ఆలీంపూర్‌లో వెలుగు చూసింది. మహిళ మృతదేహం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట గుట్టల్లో లభ్యమైంది. వివరాలు ఈ విధంగాఉన్నాయి.. ఆలీంపూర్ గ్రామానికి చెందిన పటాన్ జరీనా(39) ఇద్దరు కుమారులు, గత కొంతకాలమే భర్త మృతి చెందాడు. కొన్నాళ్లు జనగామలో హోటల్ నడుపుకుంటూ జీవనం సాగించింది. ఇటీవల ఆలీంపూర్‌కు వచ్చి కుమారులతో కుటుంబాన్ని వెల్లదీస్తుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 8న ఆలీంపూర్ నుంచి బయలుదేరి వెల్లిన ఆమె చుంచనకోట గుట్టల్లో శవమై తేలిందని బంధువులకు సమాచారం రావడంతో మృతదేహాన్ని గురువారం సాయంత్రం స్వాదీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరినాను కొంతమంది వ్యక్తులు తలపై బండరాళ్లతో కొట్టి హత్య చేసినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. చేర్యాల పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**దేవరుప్పుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

రైతులు కొనుగోలు కేంద్రాలలోనే వరిధాన్యాన్ని విక్రయించి మద్దతుధర పొందాలని చిన్నమడూరు గ్రామసర్పంచ్ మైదం జోగేశ్వర్ కోరారు. శుక్రవారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దేవరుప్పుల మండలం చిన్నమాడుర్ లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మైదం జోగేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ది పొందాలన్నారు. తేమలేకుండా కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో కృష్ణ, అధికారులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 19న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

**కొడకండ్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి (2026-27) ప్రవేశ పరీక్ష ఈ నెల19 ఆదివారం రోజున జరుగనుందని కొడకండ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భానుప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 6వ తరగతికి ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఈనెల 10 నుండి వెబ్‌సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చుని వివరించారు. ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించిన విద్యార్థులందరూ కొడకండ్ల తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలో హాల్ టికెట్ చూపించి ప్రవేశ పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్షలోని వందప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయని, సమాధానాలను ఓఎమ్ఆర్ షీట్లపై గుర్తించాలని సూచించారు. అభ్యర్థులు ఎగ్జామ్ ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు, మంచినీటి సీసా మినహా మరే ఇతర సామాగ్రిని పరీక్షా హాలులోకి తీసుకురావడానికి అనుమతించరన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**దేవరుప్పుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి కోరారు. శుక్రవారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్నందున రైతులు వరి ధాన్యాన్ని తేమ లేకుండా తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. తక్కువ ధరలకు దళారులకు విక్రయిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కార్యక్రమంలో సీఈవో కృష్ణ, వార్డు సభ్యుడు గొడిశాల శ్రీనివాస్, నాయకులు, రైతులు ఇంద్రసేనారెడ్డి, ఆకుల వెంకటయ్య, తోటకూరి సోమయ్య, కారుపోతుల సారంగపాణి, మహేందర్, రాజేష్ నాయక్, కొమురయ్య, సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, రమేష్, జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు

**బచ్చన్నపేట, ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలో వివిఎస్ఆర్‌నగర్ గ్రామంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ గోడుగు రేణుక కమలకర్ దోమల నివారణ మందు ను ఇంటింటికి పిచికారి చేయించారు. గ్రామంలో వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటివ్యాధులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష, వార్డు సభ్యులు బోడ్డు యదయ్య, చావన్ జైహింద్, చింతల శ్రీనివాస్, గొడుగు మహాలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగ సురేందర్‌రెడ్డి, నాయకులు గొడుగు కనకరావు, చావన్ పరమేశ్వర్, ఉత్కం కనకయ్య, ఆశావర్కర్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

**జనగామ టౌన్, ప్రభాతవార్త :**

ప్రతి కుటుంబానికి అంగన్వాడీ సేవలను చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ నిర్వహించారు. అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను సాంకేతికతతో మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నామని తెలిపారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా డేటా ఎంట్రీ, హాజరునమోదు, పోషకాహార వివరాలు, ఆరోగ్య సమాచారాన్ని సరైన విధంగా పారదర్శకంగా నమోదు చేయాలని, దీనివల్ల సేవల పర్యవేక్షణ





సులభతరం అవుతుందన్నారు. అంగన్వాడీ టీచర్లు ఈ ఫోన్లను సమర్థవంతంగా వినియోగించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో చేరేలా కృషి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో మెరుగైన సేవలు అందించే దిశగా టెక్నాలజీని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని, లబ్ధిదారుల వివరాలను క్లుప్తంగా ఆయా యాప్‌లలో నమోదు చేయాలని సూచించారు. సెక్టార్‌ల వారీగా అంగన్వాడీ టీచర్లు, బ్లాక్ కోఆర్డినేటర్ లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లకు వారు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ కోదండరాములు, సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, మిషన్ శక్తి కోఆర్డినేటర్ శారద, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో యూనిఫాం పంపిణీ

**బచ్చన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

వివిఎస్ఆర్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్స్ ను సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస్యం కృష్ణ, ఉపాధ్యాయులు రాజేందర్‌కుమార్, పిల్లలతల్లులు పాల్గొన్నారు. అంగన్వాడీకేంద్రం చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా, ఉండేలా అలాగే వ్యక్తిగత పరిశుభ్రత కు ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణంకు విరాళం

**బచ్చన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

పోచన్నపేట గ్రామంలో పంబాల కులస్తులు నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడికి రూ.21వేల 116ల విరాళాన్ని శుక్రవారం గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కొయ్యడి శ్రీనివాస్ అందించారు. పంబాల కులసంఘం ఆధ్వర్యంలో విరాళం దాత శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంబాల కులసంఘం నాయకులు, సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## పోషకాహార బ్యాగుల పంపిణీ

**రఘునాథపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

వెల్ది మోడల్ స్కూల్లో శుక్రవారం పోషకాహార కిట్లని విద్యార్థులకు అందజేశారు. హిమోగ్లోబిన్ పోషక విలువల పరీక్షలు నిర్వహించి ఆరుగురు విద్యార్థినులలో లోపాన్ని గుర్తించారు. పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ జిల్లా మహిళా సాధికారత సంస్థ పంపించిన పోషకాహార బ్యాగులను విద్యార్థినులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ కందగట్ల, తుమ్మ రవి, శశి కుమారి, వసంత మాధురి, మాలతి సురేఖ పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కోసం స్థల పరిశీలన



**కొడకండ్ల, ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌నిర్మాణం కోసం స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే యశ్వస్వినిరెడ్డి ఆదేశాలమేరకు అధికారులు గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్, స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్‌తో కలిసి మాట్లాడుతూ త్వరలో పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరుగుతుందన్నారు. కొడకండ్లను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే యశ్వస్వినిరెడ్డి సహకారంతో కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో అనిల్ బాబు, ఈఈ అరుణ్ కుమార్, డిప్యూటీ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కొడకండ్ల, ప్రభాతవార్త :**

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సిఫారసుతో మంజూరైన చెక్కులను మండలంలోని రంగాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు చేతులమీదుగా బాధితులకు పంపిణీ చేశారు. రంగాపురం గ్రామానికి చెందిన మహంకాళి విజయ్‌కుమార్‌కు ఇటీవల హాస్పిటల్లో చికిత్స పొందారు. ఈసందర్భంగా మంజూరైన రూ.36500 చెక్కును బిఆర్ఎస్ గ్రామాపార్టీ అధ్యక్షులు మద్దెల బిక్షపతి, నాయకులు దుబ్బాక భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వల్లూరి సైదులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వల్లూరి రామస్వామి, ఉపసర్పంచ్ వెంకటయ్య చేతులమీదుగా లబ్ధిదారులకు గురువారం వారింటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు, పార్టీ ముఖ్యనాయకులు పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లా



**దేవరుప్పుల, ప్రభాతవార్త :**

ద కడవెండి గ్రామానికి చెందిన దొడ్డి మంగమ్మ, వెంకటయ్య దంపతుల కుమారుడు ప్రశాంత్ అంకిత వివాహ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బస్వమల్లేశం, కడవెండి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, గ్రామసర్పంచ్ భాషిపాక రాములు, నాయకులు ఏరువ రఫెల్ రెడ్డి, ఆవుల వీరన్న, కాశబోయిన నగేష్, కుతాటి నరసింహులు, ఇంటి మల్లారెడ్డి, సుడిగెల వెంకటయ్య, కాశబోయిన మల్లేష్, ఖమ్మంపాటి అశోక్ పెద్ది సత్యనారాయణ, సీతాల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటదాడిలో ఐదుగురి అరెస్ట్

**జనగామ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

జిల్లాలోని ధర్మకంచ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించారు. జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు భరత్, రతీష్, నర్సయ్య, కానిస్టేబులు భాస్కర్, శ్రీకాంత్, రాజేష్‌లతో కలిసి శుక్రవారం రాత్రి దాడులు చేపట్టారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.14,070నగదు, 5మొబైల్ ఫోన్లు, 104పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసునమోదు చేసి, దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఎలక్ట్రికల్ అండ్ వైండింగ్ వర్క్స్ యూనియన్

## మృతురాలు లావణ్య కుటుంబానికి

## రూ. 15,500 ఆర్థిక సాయం అందజేత

గణపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన సిరంగి లావణ్య అకాల మృతితో ఆ కుటుంబంలో తీరని లోటును మిగిల్చింది. ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న గణపతి ఎలక్ట్రికల్ అండ్ వైండింగ్ వర్క్స్ యూనియన్ సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. నిర్వహించిన లావణ్య దశదిన కర్మ కార్యక్రమంలో యూనియన్ సభ్యులందరూ సమిష్టిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ స్థితిగతులను దృష్ట్యా, వారికి చేదోడువాదోడుగా ఉండేందుకు యూనియన్ ఆధ్వర్యంలో సేకరించిన రూ. 15,500/ నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టాల్లో ఉన్న తోటి వారిని ఆదుకోవడంలో తమ వంతు బాధ్యతగా ఈ చిన్న సహాయం చేస్తున్నట్లు యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు అంకం సుదర్శన్, కోశాధికారి చిర్ర మధు, సభ్యులు ఉషా రమేష్, క్యాతం శ్రీనివాస్, పెద్దపెల్లి రమణ చారి, ఎండి పాషా, కండెల రామ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పుట్ట మధూకర్ పరామర్శ

## ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పుట్ట మధూకర్ పర్యటించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాటారం గ్రామానికి చెందిన తోట పెద్ద సమ్మయ్య భార్య గౌరక్క ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న పుట్ట మధూకర్ వారి నివాసానికి చేరుకుని, గౌరక్క గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద సమ్మయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి పుట్ట మధూకర్ వెళ్లారు. అక్కడ తోట రాజు చిన్న కుమారుడు రుత్విక్ ఇటీవల అకాల మరణం చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే బాబు మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. పుట్ట మధూకర్ రాజుని మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, ఏ ఆపద వచ్చినా మీకు అండగా ఉంటాను, అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. పరామర్శ కార్యక్రమంలో పుట్ట మధూకర్ వెంట కాటారం ప్రతాపగిరి సర్పంచులు పంతకాని సడవలి, ఊర వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సువర్ణ అవకాశం

## కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి

## రైతులకు ఉచిత విత్తనాలు పంపిణీ

మహాదేవపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 020 గుంటల భూమి రైతులు సరిపడ టమాట, బెండ, మిరప, ఆకుకూరల విత్తనాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేశారు సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు మంచి అవకాశం అని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి వై.మనీ, గ్రామ రైతులు పెంటి కాంత్, బైరి రాజబాబు, యాదగిరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆకుతోట సుధాకర్

## కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉంటా

మహాదేవపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆకుతోట సుధాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు తన నియామకానికి సహకరించిన ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు , మండల కాంగ్రెస్ అధ్యక్షులు అక్బర్ ఖాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు కార్యకర్తలతో కలసి ముందుకు సాగుతానని తెలిపారు.

# సర్పంచ్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాళేశ్వరం ట్రాక్టర్ యూనియన్ సభ్యులు..

మహాదేవపూర్ , ఏప్రిల్ 10, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సందడి నెలకొంది. కాళేశ్వరం ట్రాక్టర్ యూనియన్ సభ్యులు స్థానిక గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు సర్పంచ్‌కు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో ట్రాక్టర్ల నిర్వహణ, ఎదుర్కొంటున్న చిన్నపాటి సమస్యలు మరియు పంచాయతీ అభివృద్ధిలో యూనియన్ భాగస్వామ్యంపై సర్పంచ్‌తో సుదీర్ఘంగా చర్చించారు. తమ సమస్యల పట్ల సర్పంచ్ సానుకూలంగా స్పందించినట్లు యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ఉపాధ్యక్షులు ఎండీ సుల్తాన్ తో పాటు యూనియన్ నాయకులు జి . సత్యనారాయణ, జి . సంతోష్, డి . వెంకటస్వామి, ఎండీ రజాక్, సుకుమార్, దీన్ మహమూద్ మరియు ఇతర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయొద్దు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, మరియు పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా నీటి కొరత ఉన్నట్లు గుర్తిస్తే తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. వేసవిలో నీటి వినియోగం పెరుగుతుందని, దానికి అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో పైప్‌లైన్ వాల్వులను తొలగించడం వల్ల లోతట్టు ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోతోందని, అటువంటి వాటిని గుర్తించి వెంటనే పునరుద్ధరించాలన్నారు. రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో మంచినీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్, పంచాయతీరాజ్ మరియు ఇంజినీరింగ్ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రజలకు నిరంతరంగా సురక్షి త తాగునీరు అందించడంలో ఏమాత్రం నిరక్ష ్యం వహించకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు మరియు అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# గుమ్మల్లపల్లిలో పేకాట రాయుళ్ల ఆటకట్టించిన సీసీఎస్ పోలీసులు

## ఏడుగురు జూదగాళ్ల అరెస్ట్

## రూ. 31,450 నగదు, బైకులు స్వాధీనం

## ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాలతో యాక్షన్ ప్లాన్

## ఇద్దరు నిందితులు పరారీ

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఇచ్చిన ఆదేశాలతో పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మల్లపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో సీసీఎస్ పోలీసులు శుక్రవారం మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. కాగా, పోలీసులను చూసి మరో ఇద్దరు నిందితులు అక్కడి నుండి పరారయ్యారు. నిందితుల వద్ద నుండి రూ. 31,450/ నగదు, 8 మొబైల్ ఫోన్లు, మరియు 02 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తును, నిందితులను తదుపరి చర్యల నిమిత్తం కాటారం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కాటారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితులను పట్టుకోవడానికి ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.



